జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :43 పేజీలు 8 వెల : 5 శనివారం 25 అక్టోబర్ 2025





కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం




కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.



- ప్రమాదంలో మొత్తం 19 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు
- క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ
- మృతుల కుటుంబాలకు 5లక్షలు..
- క్షతగాత్రులకు 2లక్షల పరిహారం
- డిఎన్ఏ పరీక్షల ఆధారంగా ఆనవాళ్లు అప్పగింత
- డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత

2లో..



కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం మంటల్లో కాలి బూడిదయిన బస్సు ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి బైకును ఢీకొని తగులబడ్డ బస్సు ప్రమాదం గుర్తించని డ్రైవర్లు బతికిబయటపడ్డ 22మంది పలువురికి గాయాలు..ఆస్పత్రిలో చికిత్స



## అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం



**అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారిని ఉపేక్షించం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టీకరణ**


అమరావతి: అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అలాగే అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం కృష్ణా జిల్లాలోని కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో అటవీ శాఖ అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దామని సూచించారు. ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి లభిస్తోందని చెప్పుకొచ్చారు. అటవీ శాఖను ఆదాయార్జన శాఖగా తయారు చేయాలని అధికారులకి దిశానిర్దేశర చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఏపీకి వరం కావాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఎపి

**సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు**

**బిజినెస్ కౌన్సిల్ భేటీలో మంత్రి లోకేశ్ వివరణ**

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా మార్చి, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి రోజు మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడిపారు. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని తెలిపారు. భారతదేశంలో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధప్రదేశ్‌ను పరిగణించాలని కోరారు. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని, ఆయా ప్రాజెక్ట్‌లకు



సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తామని వెల్లడించారు. తమది జాతీయ దృక్పథం కలిగి ఉన్న పార్టీ అని, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా తాము ఎప్పుడూ జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపామని వివరించారు. ఆంధప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామన్నారు.

# ప్రజల ప్రాణాలతో ట్రావెల్స్ బస్సుల చెలగాటం



**ప్రమాదంలో మొత్తం 19 మంది మృతి**

కర్నూలు: బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హరీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.

**మంటలు గుర్తించి కిందకు దూకా**
**ప్రాణాలతో బయటపడ్డ ఆకాశ్**

కర్నూలు: కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురి కావడంతో పలువురు సజీవదహనమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాద సమయంలో కొందరు ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ప్రాణాలతో బయటపడిన ప్రయాణికుడు ఆకాశ్.. ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తాను దీపావళికి హైదరాబాద్ వచ్చి తిరిగి బెంగళూరు వెళ్లేందుకు బస్సు ఎక్కినట్లు చెప్పారు. బస్సులో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చింది. హఠాత్తుగా లేచి చూడగా పెద్దఎత్తున మంటలు వచ్చాయి. వెంటనే బస్సు అద్దం పగలగొట్టి బయటకు దూకేశాను. నాతో పాటు బస్సులో నుంచి మరో ఇద్దరు బయటకు దూకారని ఆకాశ్ వివరించారు.

**బస్సు ప్రమాదంలో ఆచూకీలేని తల్లీకొడుకు**

పటాన్‌చెరు కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి బయలుదేరిన వారు ఇద్దరు ఉన్నారు. బెంగళూరుకు చెందిన తల్లీ కుమారులు పిలోమి నాన్ బేబీ(64), కిషోర్ కుమార్(41) ఇటీవల దీపావళి పండగకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని కృషి డిఫెన్స్ కాలనీలోని బంధువు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాము ఇంటికి వచ్చారు.
గురువారం సాయంత్రం పటాన్‌చెరు అంబేడ్కర్ కూడలి వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి బెంగళూరు బయలుదేరారు. అయితే ఈ లోపే చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదానికి గురవడంతో వీరు క్షేమంగా ఉన్నారా లేదా? అనేది తెలియడం లేదు. వారి ఆచూకీ కనుక్కునేందుకు రాము దంపతులు కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.

**కర్నూలు జిల్లా బస్సు ప్రమాదం**
**మెదక్‌కు చెందిన తల్లీకూతుళ్ల దుర్మరణం**

హైదరాబాద్: కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో తెలంగాణలోని మెదక్ జిల్లాకు చెందిన తల్లీకుమార్తె కూడా మృతిచెందారు. మృతులను శివ్వాయిపల్లికి చెందిన సంధ్యారాణి (43), చందన (23)గా పోలీసులు వెల్లడించారు. కుమార్తె చందనను బెంగళూరులో డ్రాప్ చేసేందుకు సంధ్యారాణి వేమూరి కావేరి బస్సు ఎక్కింది. బెంగళూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో చందన ఉద్యోగం చేస్తోంది. సంధ్యారాణి.. తన భర్త ఆనంద్‌కుమార్‌తో కలిసి మస్కట్‌లో ఉంటున్నారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా కుమార్తె చందన జాబ్ చేస్తున్నారు. అయితే పెళ్లి వేడుక కోసం సంధ్యారాణి దంపతులు గ్రామానికి వచ్చారు. బిజినెస్ దృష్ట్యా ఆనంద్‌కుమార్ వారం రోజుల క్రితం తిరిగి మస్కట్ వెళ్లిపోయారు. సంధ్యారాణి వెళ్లాల్సి ఉండగా.. ఆమెకు జ్వరం వచ్చింది. జ్వరం తగ్గాకా వెళదామని ఆమె నిర్ణయించుకుని తన ప్రయాణాన్ని ఆపేశారు. కుమార్తెను బెంగళూరులో విడిచిపెట్టి మస్కట్ వెళ్లాలనుకున్నారు. ఈ క్రమంలో బస్సులో వెళ్తుండగా ఊహించని ప్రమాదం ఎదురైంది.

**బస్సులోంచి దూకి బతికిన సుబ్రమణ్యం**
**ప్రాణాలు కాపాడుకున్న బిక్కవోలు గంగాధర్ రెడ్డి**

కర్నూలు: కర్నూలు బస్సు ప్రమాదం నుంచి కాకినాడకు చెందిన సుబ్రహ్మణ్యం సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం కర్నూలులోని ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నాడు. 'బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున పొగ కమ్మేయడంతో గందరగోళం ఏర్పడింది. చీకట్లో ఏదీ సరిగ్గా కనబడలేదన్నారు. వెనుక వైపు అద్దం నుంచి అతికష్టం మీద దూకాం' అని సుబ్రహ్మణం తెలిపారు. ఇకపోతే ప్రమాదంలో కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన శ్రీనివాసరెడ్డి (39) మృతి చెందాడు. ఊబలంకకు చెందిన శ్రీనివాస్ రెడ్డి క్రేన్ బిజినెస్‌లు ఉన్నాయి. అతని పక్కనే కూర్చున్న యూపికి చెందిన పంకజ్ కూడా మృతి చెందాడని భావిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుక చెందిన మల్లిడి గంగాధర్ రెడ్డి ప్రాణాలతో బయటపడ్డాడు.

**నెల్లూరు జిల్లాకు చెందిన నలుగురు మృతి**
**గొల్లరమేశ్ కుటుంబం సజీవదహనం**

కర్నూలు: కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లిలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. గొల్ల రమేశ్ సహా నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ ప్రమాదంలో గొల్ల రమేశ్ (35), ఆయన భార్య అనూష (30), కుమార్తె మన్విత (10), కుమారుడు మనీశ్ (12) మృతి చెందారు. బంధువులు ఘటనా స్థలికి చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. బస్సు బైక్‌ను ఢీకొట్టిన తర్వాత ద్విచక్రవాహనం బస్సు కిందకు దూసుకెళ్లడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పలువురు సజీవదహనమయ్యారు.

-----

------

బస్సుప్రమాద ఘటపై సమగ్ర విచారణ
ప్రమాదనపై మంత్రి పొన్నం దిగ్భ్రాంతి

హైదరాబాద్,అక్టోబర్24(ఆర్ఎన్ఎ): కర్నూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరిన నేపథ్యంలో.. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఘటనపట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

------

బస్సు దుర్ఘటనపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్భ్రాంతి

హైదరాబాద్,అక్టోబర్24(ఆర్ఎన్ఎ): కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేమూరి కావేరి మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

**కాలిన బస్సును తొలగించే క్రమంలో అపశృతి**
**క్రేన్ పక్కకు ఒరగడంతో డ్రైవర్‌కు గాయాలు**

కర్నూలు: కర్నూలు శివారులోని చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదం జరిగిన స్థలంలో మరో దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును పక్కకు తీస్తుండగా క్రేన్ బోల్తా పడింది. ఈ ఘటనలో క్రేన్ డ్రైవర్‌కు గాయలయ్యాయి. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాలిన బస్‌ను తప్పించేందుకు క్రేన్‌ను రప్పించారు. అయితే బస్సును తీసే క్రమంలో ఒక్కసారిగా క్రేన్ పక్కకు ఒరిగింది. దీంతో డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. బైకును ఢీ కొని మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

**బస్సు ప్రమాదంలో బైకర్ శివశంకర్ మృతి**
**ఆస్పత్రి వద్ద కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు**

కర్నూలు: కర్నూలు జిల్లా శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘోర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో మొత్తం 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన వ్యక్తి పేరు శివశంకర్‌గా తెలుస్తోంది. శివశంకర్ కర్నూలు పట్టణంలోని ప్రజానగర్‌కి చెందిన వ్యక్తి. శివశంకర్ మృతిచెందాడని సమాచారం అందిన వెంటనే ఆయన కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా శివశంకర్ కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు. శివశంకర్ గ్రానైట్ పనికి వెళ్తాడని, గురువారం రాత్రి ఇంటికి వచ్చాడని తల్లి చెబుతూ కన్నీరు మున్నీరుగా విలపించింది. శుక్రవారం తెల్లవారుజామున పనికోసం వెళ్లాడని తెలిపింది. తన పని అయిపోయిన తర్వాత ఇంటికి వస్తానని శివశంకర్ చెప్పాడని అతని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. గ్రానైట్ పనులతో పాటు పెయింటింగ్ పనులకి కూడా రోజూవారీ కూలిగా వెళ్తాడని శివశంకర్ సోదరుడు చెప్పాడు. శివశంకర్ ఎక్కువగా గ్రానైట్ పనులకి పల్సర్ బైక్ పైనే వస్తుండేవాడని గ్రానైట్ యజమాని తెలిపారు. ఆ బైక్‌నే శివశంకర్ వినియోగిస్తుంటాడని గ్రానైట్ యజమాని పేర్కొన్నారు.

**ప్రజల ప్రాణాలతో ట్రావెల్స్ బస్సుల చెలగాటం**
**కర్నూలు ఘటనపై బిజెపి అధ్యక్షుడు రామ్ దిగ్భ్రాంతి**
**కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

హైదరాబాద్: కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మరల జరగకుండా ప్రభుత్వం సమగ్ర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని రామచందర్ రావు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బస్ ఘటనలో ఎక్కువ సంఖ్యలో మృతులు ఉండటం విషాదకరమన్నారు. మృతులకు తీవ్ర సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

**బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**
**మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 50వేల పరిహారం**

న్యూఢిల్లీ: కర్నూల్ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ టూ బెంగళూరుకు వెళ్తోన్న కావేరీ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరులో బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా, అందులో బైకర్‌తో పాటు 20మంది చనిపోయినట్లు సమాచారం. ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది.అయితే, బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా స్పందించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు.

------

**ఆపద్బాంధవుడు నవీన్**
**ఆరుగుని కాపడిన యువకుడు**
**కారులో ఆరుగుని హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

కర్నూలు: జిల్లాలో ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి దగ్ధం కావడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ సమయంలో ఓ యువకుడు సమయస్ఫూర్తి ప్రదర్శించి ఆరుగరిని కాపాడాడు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును బైక్ ఢీకొనడంతో చెలరేగిన మంటలు పలువురి ప్రాణాలను బలి తీసుకున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39మంది ప్రయాణికులు ఉన్నారు. మంటల్లో చిక్కుకుని 19మంది సజీవ దహనం కాగా.. మిగతా ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. అద్దాలు పగలగొట్టి బస్సు నుంచి బయటపడిన కొందరు ప్రాణాలను దక్కించుకున్నారు. ప్రయాణికుల్లో కొందరిని నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. క్షతగాత్రుల పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు. ఆ సమయంలో ఏం జరిగిందనే విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. హిందూపూర్ నుంచి నంద్యాలకు తాను వెళుతుండగా ఘటనా స్థలంలో బస్సు మంటల్లో దగ్ధమవుతూ కనిపించిందని నవీన్ చెప్పారు. బస్సులో నుంచి బయటపడ్డ ఆరుగురిని తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. బస్సు చుట్టూరా మంటలు వ్యాపించాయని, వాహనాన్ని సమీపించే అవకాశమే లేకుండా పోయిందని వాపోయారు. రమేశ్ అనే ఓ ప్యాసెంజర్ బస్సు అద్దం పగలగొట్టుకుని బయటకు వచ్చినట్టు అతడు తెలిపారు. అది మనిషి పట్టేంత వెడల్పు కూడా లేకపోవడంతో కొందరికి గాజు గుచ్చుకుని గాయాలయ్యాయని వెల్లడించారు. ఆరుగురు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ఇక పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి.. బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి పోలీసులు సమాచారం అందించారు. బస్సును బైక్ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. టూ వీలర్ నడుపుతున్న వ్యక్తి పక్కకు పడిపోగా బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఈ క్రమంలో పెట్రోల్ లీక్ కావడంతో ఒక్కసారిగా చెలరేగిన మంటలు బస్సును దగ్ధం చేశాయి. బస్సు డ్రైవర్లలో ఒకరు పరారవ్వగా.. మరొకరు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు.

**పొగ కమ్ముకోవడంతో స్పృహ కోల్పోయి ఉంటారు**
**తరవాత మంట్లలో కాలి బూడిదయ్యారు**
**ఫోరెన్సిక్ నిపుణుడు అలీఖాన్ విశ్లేషణ**

హైదరాబాద్: కర్నూలు బస్సు ప్రమాదం జరిగిన తీరును ఫోరెన్సిక్ నిపుణుడు అలీఖాన్ విశ్లేషించి పలు వివరాలు వెల్లడించారు. బైక్ బస్సు కిందకు దూసుకెళ్లడం వల్ల బైక్ నుంచి లీక్ అయిన పెట్రోల్‌తో మంటలు చెలరేగి ఉంటాయన్నారు. అయితే బస్సులోని కార్గో అంటుకోవడం వల్లే మంటలు ఎక్కువగా వ్యాపించి ఉండొచ్చని తెలిపారు. బస్సులో చోటు తక్కువగా ఉండటం వల్ల ప్రయాణికులు బయటకు రావడానికి ఎక్కువగా అవకాశం ఉండదన్నారు. పాలీయూరీతిన్ ఫోమ్ కాలడం వల్ల విషపూరిత పొగ వ్యాపించి ప్రయాణికులు స్పృహ కోల్పోవచ్చన్నారు. అందువల్ల చాలా మంది ప్రయాణికులు అక్కడే అగ్నికి ఆహుతై ఉంటారని అలీఖాన్ విశ్లేషించారు.

## వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు
## డయ్యూ డమన్లో రిజస్ట్రేష్..ఆల్టరేషన్
## సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు
## తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా

**కర్నూలు జిల్లా బస్సు దుర్ఘటన**
**కావేరీ యాజమాన్యంతో పాటు డ్రైవర్‌పై కేసు**

కర్నూలు: కర్నూలు జిల్లా బస్సు దహన ఘటనకు సంబంధించి కావేరీ ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై కర్నూలు జిల్లా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆ బస్సులో ప్రయాణించిన ప్రయాణికుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు పెట్టారు. ఇప్పటికే ఆ బస్సుకి చెందిన ఒక డ్రైవర్ శివ నారాయణ పోలీసుల అదుపులో ఉన్నారు. అయితే, పరారీలో మరో డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్య ఉన్నారు. ముత్యాల లక్ష్మయ్యపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. బస్సు ప్రమాదంలో 19 మంది ప్రయాణికుల మృతికి కారణమయ్యారని కావేరి బస్సు యాజమాన్యం, డ్రైవర్ ముత్యాల లక్ష్మయ్యలపై పోలీసులు కేసులు పెట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా డీఐజీ కోయ ప్రవీణ్ సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. బస్సు ప్రమాద ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు చిన్నటేకూరు వద్ద మంటల్లో కాలిపోయింది. బైక్ ఢీకొనడంతో మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులకి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## కర్నూలు శివారులో ఘోర బస్సు ప్రమాదం

కర్నూలు: యాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2-3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు.

## కావేరి బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు

హైదరాబాద్: కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి గురైన బస్సుపై తెలంగాణలో 16 చలాన్లు ఉన్నాయి. రూ.23,120 ఫైన్లు పెండింగ్‌లో ఉన్నాయి. 2024 జనవరి 27 నుంచి 2025 అక్టోబరు 9 వరకు ఈ బస్సు 16 సార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలిసింది. 9 సార్లు నో ఎంట్రీ జోన్‌లోకి ప్రవేశించడంతో జరిమానాలు పడ్డాయి. హైస్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ ఉల్లంఘనల పైనా చలాన్లు పడినట్లు తెలిసింది. ప్రమాదానికి గురైన బస్సు 9490 నంబరుతో రిజిస్టర్ అయినట్లు ఏపీ రవాణా శాఖ వెల్లడించింది. ఈ బస్సు ఫిట్‌గానే ఉందని, బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయని తెలిపింది. 'కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి బస్సు నడుపుతున్నారు. 2018 మే 2న బస్సును డామన్ డయ్యూలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్ జారీ అయ్యింది. ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌గా ఉంది. 2027 మార్చి 31 వరకు ఫిట్‌నెస్ ఉంది. 2026 ఏప్రిల్ 20 వరకు బస్సుకు ఇన్సూరెన్స్ ఉంది. బైక్‌ను బలంగా ఢీకొట్టడం వల్లే బస్సులో మంటలు వచ్చాయి. అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం.



**వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు**

హైదరాబాద్కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన
వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారీయరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో అల్టేష్రన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అల్టేష్రన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేష్రన్ చేయించింది.

**స్లీపర్ బస్సుల్లో ప్రమాదాలు ఎక్కువే**
**ఇటీవలే రాజస్థాన్‌లో ఇలాంటి ఘోరమే**
**స్లీపింగ్ సిస్టమ్‌తో ప్రమాదం నుంచి బయటపడలేని వైనం**

హైదరాబాద్: కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.
సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 30 నుంచి 36 బెర్తులు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36-40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు. ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8-9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జె న్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు. 300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు.ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.

------------

**కర్నూలు బస్సు ప్రమాదంలో ఇద్దరు టెక్కీల మృతి**
**ఒకరు ఎపివాసి కాగా..మరొకరు తెలంగాణ వాసి**
**ఇద్దరు అమ్మాయిలూ బెంగుళూరులో పని**

హైదరాబాద్కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మృతిచెందారు. ఏపీలోని బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం పూసపాడుకు చెందిన గన్నమనేని ధాత్రి (27), తెలంగాణలోని యాదాద్రి జిల్లా గుండాల మండలం వస్తకొండూరుకు చెందిన అనూషరెడ్డి చనిపోయారు. వీరిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు.ధాత్రి ఇటీవల హైదరాబాద్‌లోని పెదనాన్న ఇంటికి వచ్చారు. అక్కడి నుంచి బెంగళూరు వెళ్లేందుకు గురువారం రాత్రి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న ధాత్రి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతురాలి తల్లి వాణి, బంధువులు సంఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. ధాత్రి మృతికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. యాదాద్రి జిల్లాకు చెందిన అనూషరెడ్డి దీపావళికి స్వగ్రామానికి వచ్చి గురువారం రాత్రి బెంగళూరుకు బయల్దేరారు. ఖైరతాబాద్‌లో బస్సు ఎక్కి ఈ దుర్ఘటనలో మృతిచెందారు. అనూష మృతితో ఆమె తల్లిదండ్రులు కన్నీమున్నీరవుతున్నారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన మరికొందరిని గుర్తించాల్సి ఉంది.

## కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్



అమరావతి: కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు.

## కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరా



హైదరాబాద్: కర్నూలు జిల్లా బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి (%=వఝుల్‌ష్త్ర =వసఎఎ%) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయకచర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై సీఎస్, డీజీపీతో మాట్లాడారు. తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. గద్వాల కలెక్టర్, ఎస్పీ ఘటనాస్థలికి వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

ఉదయం న్యూస్



## భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి.

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కడప జిల్లాలో గత నాలుగు రోజులుగా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో పెన్నా పాపాగ్ని కుందు నది పరివాహక ప్రాంతాల్లో చేతికొచ్చిన వరి ఇతర పంటలకు నష్టం పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని శుక్రవారం నాడు ఇంచార్జ్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.రామమోహన్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 16 మండలాల పరిధిలో 71 గ్రామాలలో 2711 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రకటించారన్నారు. ఇందులో వరి పంట 1971 హెక్టార్లలో , మొక్కజొన్న 41 హెక్టార్లలో, కంది 258 హెక్టార్లలో, మినుము 228 హెక్టార్లలో, వేరుశనగ 134 హెక్టార్లలో, పత్తి 81 హెక్టార్లలో వర్షపు నీరు నిల్వ వల్ల దెబ్బతిన్నాయన్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఇంకా ఎక్కువగా పంటలు నష్టపోయినట్లు తెలుస్తున్నదన్నారు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటన చేస్తే ఇంకా ఎక్కువ సమాచారం వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి రైతు సేవా కేంద్ర అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితి ఆధారంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతుల కు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు దెబ్బతిన్న వరి, మొక్కజొన్నను ప్రభుత్వమే మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. వర్షం కారణంగా కూలిన మట్టి మిద్దెల స్థానంలో హౌసింగ్ స్కీం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో సాగు చేసిన మినుము,కంది, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న అక్కడక్కడ వేసిన పప్పు శనగ పంటలకు నష్టపరిహారం అంచనా వేసి తక్షణమే చెల్లించాలన్నారు. వర్షాల కారణంగా ప్రజారోగ్య మీద శ్రద్ధ పెట్టి మెడికల్ క్యాంపులు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## లక్ష్మీపేట, బద్రిపల్లె లో డిటియఫ్ టీమ్ పర్యటన.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని లక్ష్మీపేట, చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బద్రిపల్లె సచివాలయంల పరిధిలో లక్ష్మీపేట, బద్రిపల్లె సచివాలయంల పరిధిలో అన్ని రకాల రికార్డ్స్, రిపోర్ట్స్, రిజిస్టర్స్ , పైన రివ్యూ చేసినట్లు జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి నాగశశి భూషణ్ రెడ్డి తెలియజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ నాగశశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ చాపాడు మండలంలోని నక్కలదిన్నె, బద్రిపల్లె సచివాలయాలలో వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు,ఆ సేవలు అంతర్జాలంలో నమోదు ప్రక్రియ, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను, వైద్య సిబ్బంది నైపుణ్యతను నాగశశి భూషణ్ రెడ్డి పర్యవేక్షించి సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా గణాంకాదికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న సేవల గురించి తెలుసుకోవడం, వైద్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి నారాయణ మాట్లాడుతూ ప్రతి గర్భిణి మహిళలను, బాలింతలను అంతర్జాలంలో నమోదు చేయాలని నక్కలదిన్నె, బద్రిపల్లె వైద్య సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. డిపిహెచ్ ఎన్ శాంతిలత మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు, నిర్వహించే విధంగా చేయాలని, పాఠశాలలో, కాలేజీలలో చేయాలని రక్త హీనత లేకుండా, ఐరన్ పోలిక్ మాత్రలు అందచేయాలని ఆమె సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా యం ఐ ఎస్ అధికారి రాజశేఖర్ మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం
రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ టి.ప్రసాద్, భవాని, లక్ష్మీదేవి, బాబురెడ్డి , యంఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన మల్లేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు....

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బద్వేల్ లో జరిగిన డివిజన్ స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీల్లో మల్లెపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అరుణ్ కుమార్, కార్తీక్, సుధీర్, భరత్ కుమార్ గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వీరిని పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి,మల్లెపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోమిరెడ్డిపల్లె ప్రవీణ్ (ఫిజికల్ సైన్స్), పాపయ్య (సోషల్) తదితర ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాపయ్య, ప్రవీణ్ లతో పాటు గత పిఈటి విజయవాణి ప్రస్తుత పిఈటి శ్రీకాంత్ రెడ్డి సహకారంతో తాము జిల్లా స్థాయికి ఎంపికయ్యామన్నారు.

## వనపర్తి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుమారి ఎం. శ్రావ్య

**ఉదయం న్యూస్ వనపర్తి**



శిక్షణలో భాగంగా వనపర్తి తహసీల్దార్ కార్యాలయానికి విచ్చేసినన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుమారి ఎం. శ్రావ్య స్వాగతం పలికిన నాయబ్ తహసీల్దార్ జి. చక్రపాణి. ఈ సందర్భంగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పరిచయం చేసి, రెవెన్యూ సిబ్బంది యొక్క విధులను ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గిర్దావర్ మధుసూదన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు: హరి ప్రసాద్

బేతంచర్ల, ఉదయం న్యూస్:



బేతంచర్ల మండలంలో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులు మినరల్ వాటర్ ను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం నాడు బేతంచర్ల పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ యాజమాన్లతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మినీల వాటర్ ప్లాంట్ యజమానులు నీటి యొక్క నాణ్యతకు సంబంధించి పరీక్షలు నిర్వహించి వాటి తాలూకా సర్టిఫికెట్లను నగర పంచాయతీ నందు మూడు నెలలకు ఒకసారి అందజేయాలని అదేవిధంగా ట్రేడ్ మార్క్ లైసెన్స్, %ఖీూూూ×% సర్టిఫికెట్ను కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా వాటరు క్యాన్, వాటర్ బిందె వాటి ధరలను పట్టిక రూపంలో ప్రదర్శించాలని ఇంటి వద్దకు వచ్చే మినరల్ వాటర్ ఆటో అధిక ధరలకు నీటిని విక్రయిస్తుందని ఆ విధంగా విక్రయిస్తే అటువంటి వాటిని రద్దు చేస్తామని ఆయన ఈ సందర్భంగా మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ సువర్ణ లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున ఇంచార్జ్ ఏ.ఈ మధు తేజ రెడ్డి, మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో సమీక్షా సమావేశం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



గౌరవ కలెక్టర్ గారు, శ్రీయుత పథక సంచాలకుల ఆదేశాల మేరకు ఈ రోజు మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో రామచంద్రారెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గారు మాట్లాడుతూ ౹ ఉపాధి హామీ పథకం కింద చేపట్టబోయే పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో లబ్ధిదారుల ఎంపిక కోసం సిబ్బంది డోర్ టు డోర్ తిరిగి, అర్హులైన లబ్ధిదారులను పక్కాగా గుర్తించవలసిందిగా ఆదేశించారు. అలాగే ప్రతి కూలి తమ ఈ%–% కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన వారికి మాత్రమే ఉపాధి పనులు కేటాయించబడతాయని తెలిపారు. సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో...బ్రహ్మంగారిమఠం మండలంలోని పలువురాళ్లపల్లె ముడమల మల్లేపల్లి పంచాయతీలకు సంబంధించిన సచివాలయాలను శుక్రవారం భీమటం ఎంపీడీవో రామచంద్రారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆయా సచివాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది విధులకు సక్రమంగా వస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయా పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులతోపాటు సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో ఎప్పుడైనా ఏదైనా సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే మీ పరిధిలో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆయన తెలిపారు. అలాగే మండల పరిధిలో ఉన్నటువంటి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు కూడా ఆయన్ని సందర్భంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీంద్రారెడ్డి తో పాటు సర్పంచులు జయన్న ,వేమిరెడ్డి మున్రెడ్డి ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్)వాలంటీర్ల ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ డా. డి.ఎల్ రవీంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ ఆచార్య ఎన్ వెంకట్రాంరెడ్డి,డాక్టర్ రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్ర శేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గురు స్వప్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ను నిర్వహించడం జరిగింది అందులో భాగంగా నేడు విద్యార్థులకు కెరియర్ గైడెన్సి అంశాల పట్ల స్థానిక సచివాలయ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి శ్రీజరాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు కెరియర్ గైడెన్సీ అంశాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీజరాని,నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మహిళలు సమాజంలో పలు అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెడు ప్రభావాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే స్థానికంగా ఉన్నటువంటి అధికారులకు తెలియచెప్పాలని శ్రీ శక్తి యాప్ ప్రతి మహిళ ఉపయోగించుకోవాలి అని మహిళ రక్షణ కోసం 181 నంబర్ ను చిన్నపిల్లల రక్షణ కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించిన వెంటనే సంబంధిత అధికారులు మీకు రక్షణ కలిగిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉష,బాల సుబ్బయ్య,వీర లక్ష్మి,శారద, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు

## భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి.

**జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన సిపిఎం, నాయకులు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కడప జిల్లాలో గత నాలుగు రోజులుగా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో పెన్నా పాపాగ్ని కుందు నది పరివాహక ప్రాంతాల్లో చేతికొచ్చిన వరి ఇతర పంటలకు నష్టం పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని శుక్రవారం నాడు ఇంచార్జ్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.రామమోహన్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 16 మండలాల పరిధిలో 71 గ్రామాలలో 2711 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రకటించారన్నారు. ఇందులో వరి పంట 1971 హెక్టార్లలో , మొక్కజొన్న 41 హెక్టార్లలో, కంది 258 హెక్టార్లలో, మినుము 228 హెక్టార్లలో, వేరుశనగ 134 హెక్టార్లలో, పత్తి 81 హెక్టార్లలో వర్షపు నీరు నిల్వ వల్ల దెబ్బతిన్నాయన్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఇంకా ఎక్కువగా పంటలు నష్టపోయినట్లు తెలుస్తున్నదన్నారు .వ్యవసాయ శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటన చేస్తే ఇంకా ఎక్కువ సమాచారం వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి రైతు సేవా కేంద్ర అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితి ఆధారంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతుల కు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు .దెబ్బతిన్న వరి, మొక్కజొన్నను ప్రభుత్వమే మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. వర్షం కారణంగా కూలిన మట్టి మిద్దెల స్థానంలో హౌసింగ్ స్కీం ద్వారా ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో సాగు చేసిన మినుము,కంది, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న అక్కడక్కడ వేసిన పప్పు శనగ పంటలకు నష్టపరిహారం అంచనా వేసి తక్షణమే చెల్లించాలన్నారు. వర్షాల కారణంగా ప్రజారోగ్య మీద శ్రద్ధ పెట్టి మెడికల్ క్యాంపులు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చాపాడు మండలంలోని సీతారాంపురం గ్రామంలో మార్తల చంద్ర ఓబులరెడ్డి ఇల్లు కూలి మృతి చెందిన పాడి గేదెలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. కడప నగరం చిన్నచౌక్ ఎస్టీ కాలనీలో పుల్లయ్య ఇల్లు, బి.కోడూరు మండలం రామసముద్రం పంచాయతీ ఎస్టీ కాలనీలో రెండు స్లాబుల ఇండ్లు మధ్యలో కూలిపోయాయని , వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలన్నారు.

## గిరిజన సమాఖ్య మహాసభలను జయప్రదం చేయండి

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు న్యూస్**



: ఈనెల అక్టోబర్ 30వ తేదీన మారేడుమిల్లిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అల్లూరి సీతారామరాజు జిల్లా రెండవ మహాసభ విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ మహాసభకు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జాల ఈశ్వరయ్య, సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, కారం ధారయ్య, ఆంజనేయులు హాజరవుతున్నారని, మారేడుమిల్లి లో జరుగుతున్న మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి సెగ్గే లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఏం లక్ష్మణరావు, సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు చంటిబాబు, పాంగి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోండి...

**కొలిమిగుండ్ల అక్టోబర్ 24 (ఉదయం న్యూస్)**



కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామానికి చెందిన రైతులు మొక్కజొన్న పంటను సాగు చేసుకున్నారు. రైతులు మొక్కజొన్న పంటను కోసి గింజలను ఆరబోసుకున్నారు. అకాల వర్షం కారణంగా ఆరబోసుకున్న గింజలు నానిపోయి మొలక ఎత్తి నష్టపోయామని తమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. ఎకరాకు 30 వేల రూపాయల పెట్టుబడి పెట్టి నష్టపోయామని తడిచిన ధాన్యాన్ని కింట 3000 రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమకు ఆత్మహత్య శరణ్యమని రైతులు వాపోయారు. అనంతరం వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డికి శుక్రవారం నాడు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కోట జగమేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చెన్నారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పుల్లయ్య, పెద్దయ్య, వినయ్, యేసయ్య ఇంకా తదితర రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదోనిలోని మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలి


**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




శుక్రవారం:–అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పత్తికొండ మండల సమితి ఆధ్వర్యంలోన ప్రభుత్వ గవర్నమెంటు డిగ్రీ కళాశాల నుండి విద్యార్థి విద్యార్థినులతో నాలుగు స్తంభాల కూడాలీ దాకా వచ్చి ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నాకి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న, హాజరయ్యారు ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూటమి పేరుతోటి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కంకణం కట్టుకుంటూ ఉందని అందులో భాగంగా నే ప్రైవేట్ కంపెనీలకి మాఫీలు చేసేందుకు ముందుకు వస్తున్న గవర్నమెంట్ ప్రభుత్వ సంస్థల అభివృద్ధి కోసం రావట్లేదని నిజంగా ఇది సిగ్గుమాలినటువంటి చర్య అని అందులో భాగంగానే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు తీసుకువచ్చినటువంటి మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ పేరుతోటి తీసుకొని వచ్చి కళాశాలలను కార్పొరేట్ సంస్థలకి అప్పజెప్పడానికి కంకణం గట్టుకునిందని ఇదే చంద్రబాబు నాయుడు హైదరాబాదులో అపోలోకి భూములు ఇచ్చినప్పుడు ఈరోజు పేద ప్రజలకు ఎంతవరకు అపోలోలో వైద్యం అందుతావుందని మేం ప్రశ్నిస్తున్నామని ఆయన అన్నారు మరి కళాశాలలు అన్నిటిని కూడా మేము నడపలేమని చెప్పడం సిగ్గుచేటటువంటి విషయమని మోడీ రాష్ట్రానికి వచ్చిన కారణంగా మీరు పెట్టిన ఖర్చులో పావలా వంతు కళాశాలలకు పెడితే కళాశాలలో బాగుపడతాయని వేలమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందుతూ ఉందని పక్కనే ఉన్నటువంటి హాస్పటల్ వల్ల కూడా ప్రజలకు కూడా మేలు జరుగుతుందని అంతేకానీ అస్సలు మా చేతకాదని చెప్పే బదులు ప్రభుత్వాన్ని నడపడం చేతకాదు అని చెప్పేసి ప్రభుత్వాన్ని రద్దు చేసుకోవాలని నారా లోకేష్ గారు విద్యాశాఖ మంత్రిగా రాజీనామా చేసి వారి తండ్రిగారు పెట్టినటువంటి హెరిటేజ్ లో జాబులు చేసుకోవాలని వారు తెలియజేశారు ఇప్పటికైనా గాని జిల్లాలో ఉన్నటువంటి మంత్రి గారు కానీ ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు కానీ తక్షణమే పిపిపి విధానాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి జిల్లాలో ఉన్నటువంటి ప్రజల విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు తెలియజేశారు లేనియెడల జిల్లాలో ఎక్కడా కూడా ఎమ్మెల్యేలను కూడా తిరగనివ్వమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నజీర్ మండల కార్యదర్శి శివ అధ్యక్షులు రమేష్ ఏఐవైఎఫ్ నాయకులు అల్తాఫ్ మోహన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు అహ్మద్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి


**ఆత్మకూరు ఉదయము న్యూస్ ప్రతినిధి**



ఈరోజు కొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామాలలో మొక్కజొన్న ధాన్యన్ని మండల వ్యవసాయ అధికారి “అమీరున్నిసా బేగం” పరిశీలించారు. రైతులు ధాన్యం నిలువ చేసుకునేటప్పుడు ఎత్తు ప్రదేశాలలో ఆరబోసుకోవాలి అని తెలియచేసారు. రైతులు లోతట్టు ప్రదేశాలు లేక పొలాల్లో పంట ఆరబోసుకోవడం వల్ల వర్షము పడినప్పుడు ధాన్యం నీటిలో తడిచి మొలకలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, విస్తరణ అధికారులు శ్రీనివాసులు, నాగశ్రీ, రైతు సేవా సిబ్బంది జావీద్ మరియు రైతులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు సంతాపం తెలిపిన తాడిపత్రి వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి...

**తాడిపత్రి అక్టోబర్ 24(ఉదయం న్యూస్)**



కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో 20 మందికి పైగా ప్రయాణికులు మృతి చెందారు. గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వారు త్వరగా కోలుకోవాలని తాడిపత్రి వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి శుక్రవారం నాడు తెలిపారు. బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తాడిపత్రి వైసీపీ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి అన్నారు.

ఉదయం

# ధాన్యం కొనుగోళ్లు చేయాలి

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి:

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు.కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, తహసీల్దార్ జయంత్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.

# వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం

ఆదుకోవాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఏఐకేఎస్) వైయస్సార్ కడప జిల్లా సమితి విజ్ఞప్తి చేసింది. శుక్రవారం కడప నగరం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి హాల్ నందు రైతు సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ నెల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రధానంగా ఉల్లి పంట దెబ్బతినిందని ఇతర పంటలకు పెద్దగా నష్టం లేనప్పటికీ, 4 -5 రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు ఉల్లి, మొక్కజొన్న, సజ్జ, టమోటా, వరితోపాటు అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయని, మొక్కజొన్న పంట కోతలు పూర్తయి గింజలను కల్లాలలో ఆరు బోసుకోగా వర్షానికి మొలకలు వచ్చాయని, మొక్కజొన్న పండించిన రైతుల బాధ వర్ణనాతీతమని, అన్ని రకాల పంటలు వర్షానికి దెబ్బతిని వారి పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉందని కావున నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారాన్ని ప్రస్తుతం ఇస్తున్న దానికంటే రెట్టింపు ఇవ్వాలని, పంట పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయని దానిని దృష్టిలో ఉంచుకొని పరిహారాన్ని పెంచి ఇవ్వాలని, రబీ సీజన్లో , ఖరీఫ్ పంటల నష్టపోయిన వారికి 90% సబ్సిడీతో విత్తనాలను, ఎరువులను వారికి అందించి ప్రభుత్వం అన్ని విధాలుగా వారిని ఆదుకోవలసిన బాధ్యత ఉందని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టీ. రామ్మోహన్ రెడ్డి, కట్ట యానాదయ్య, ఈ . బాల చంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు బి. రామాంజనేయుల రెడ్డి, భద్రయ్య, పక్కిరప్ప పాల్గొనడం జరిగింది.

## స్కాన్ చేసి నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించొచ్చు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను గురించి వివరించిన మండల కన్వీనర్ కాసింవలి

నందవరం (ఉదయం న్యూస్)



మండల పరిధిలో ముగతి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ముగతి గ్రామం స్టార్ వైన్స్ షాప్ దగ్గర ఎక్స్చేంజ్ సురక్ష యాప్ గురించి మండల కన్వీనర్ ఖాసీంవలీ ఎమ్మిగనూరు ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ ఎస్సై ఇస్మాయిల్, ఎస్సై నాయుడు వివరిస్తున్నట్లు తెలిపారు..నాణ్యమైన మద్యమే వినియోదారుడికి చేరాలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కొన్న వెంటనే దుకాణం వద్దే మద్యం చెక్ చేసుకునేందుకు వీలు కల్పించింది. ఈక్రమంలోనే ఓ సరికొత్త యాప్‌ను తీసుకువచ్చింది. దీని ద్వారా వినియోగదారుడు తాను కొనే మద్యం అసలైందా... లేక నకిలీదా అనే విషయం అక్కడికక్కడే తెలిసిపోతుంది. యాప్ ద్వారా స్కాన్ చేస్తే చాలు తాను కొన్న లిక్కర్ బాటిల్ సమస్త వివరాలు కస్టమర్ కళ్ల ముందు కనిపించేలా ఈ యాప్‌ను రూపొందించారు. దాని ధర..? ఎక్కడ తయారైంది...?, ఏ బ్రాండ్..? ఏ డిపో నుంచి సప్లై చేశారు..? ఇలా అన్ని వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. ఇదే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్. విపక్షాలు చేస్తున్న నకిలీ మద్యం గగ్గోలుకు, ఇతర ప్రశ్నలకు ఈ యాప్(%ూఞా%) సమాధానం చెప్పనుంది. ఇది అటు కస్టమర్లు తాము తాగే లిక్కర్ నాణ్యతను తెలుసుకునేందుకు, రిటైల్ దుకాణదారుల అమ్మకాలు తెలుసుకోడానికి ప్రభుత్వం దీన్ని తీసుకొచ్చిందిఎవరైనా ఈ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను సులభంగా వాడొచ్చు. కస్టమర్లు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. యాప్ ఇన్‌స్టాల్ అవగానే కస్టమర్, రిటైలర్ ఆప్షన్లు చూపుతుంది. కస్టమర్ ఆప్షన్ ఎంపిక చేయాలి. తర్వాత కస్టమర్లు తాము కొనుగోలు చేసే బాటిల్‌పై ఉన్న హీల్ స్టిక్కర్(హాలోగ్రామ్)ను యాప్‌లోని స్కానర్ ద్వారా స్కాన్ చేయగా...కింద సెక్యూరిటీ కోడ్(క్యాప్చా)ను ఎంటర్ చేయగానే ఆ బాటిల్ వివరాలు అన్నీ ప్రత్యక్షం అవుతాయి. ఈ కార్యక్రమంలో ధర్మపురం గోపాల్, నది కైరవాడి వీరేష్ ,దావీద్ ,లచ్చుప్ప, చిన్న రాముడు ,తదితరులు పాల్గొన్నారు

# డిజైన్ లోపం.. ఆ 2 నిమిషాలే కీలకం:

'స్లీపర్'లో ఎందుకీ ప్రమాదాలు..?

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. మరి ఈ ప్రమాదాలకు కారణాలేంటి..?

డిజైన్ లోపమేనా..?

సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 2%ఇ%1 సీటింగ్ ఉంటుంది. 30 నుంచి 36 బెర్త్‌లు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36-40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు.

ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8-9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు.

అలసట.. మగత..

300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటుచేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి.

ఆ రెండు నిమిషాలే కీలకం..

ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు.

చైనాలో నిషేధం..

ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.

# ఫలించిన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆశయం

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ నూతన పార్టీ భవనం కొరకు గత కొంతకాలంగా పరితపిస్తూ అదే ధ్యాసగా రాష్ట్ర కార్యవర్గాన్ని ఒప్పించి క్యాబినెట్ ద్వారా ఆమోదం తెలిపే విధంగా విశ్వ ప్రయత్నాలు చేయగా నేడు రాష్ట్ర క్యాబినెట్ వర్గం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిగారి పట్టుదలను కొనియాడుతూ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా రాజపేట శివారులో ఏ టి సి సెంటర్, ఐటిఐ కాలేజ్ కి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 73/2 లో ఒక ఎకరం స్థలం కేటాయిస్తున్నట్టు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే సర్వే పనులు పూర్తి చేసి కొత్త భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవడానికి జిల్లా నాయకులకు, కార్యకర్తలకు విశాలమైన భవనం ఏర్పాటుకు ప్రత్యేక వసతులతో కూడిన నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని వారన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ద్వారా ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# ఎమ్మెల్యే మేఘారెడ్డి గారి ప్రత్యేక కృషి ఏళ్ల నాటికల సహకారం



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యేఎన్నో ఏళ్ల నాటి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ సొంత భవన నిర్మాణం కల నేడు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారి ప్రత్యేక చొరవ వలన సహకారం అయిందిఎంతో ఘనచరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి ఇప్పటివరకు జిల్లా కార్యాలయం లేకపోవడంతో చెలించిపోయిన ఆయన తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పార్టీ జిల్లా కార్యాలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసి సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి,సంబంధిత శాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లారుతన అభ్యర్థనకు స్పందిస్తూ వనపర్తి పట్టణ శివారు రాజపేట లోని 73/2 సర్వే నెంబర్ లోని 1 ఎకరం భూమిని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుత్వరలోనే 73/2 సర్వే నెంబర్లో గల స్థలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారుఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి సహకరించిన జూపల్లి కృష్ణారావు గారికి, వాకిటి శ్రీహరి గారికి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గారికి ,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు కృతజ్ఞతలు తెలియజేశారు

పై ఫోటోగతంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

# అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

**నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..**

**దేవనకొండ మండల వ్యాప్తంగా సచివాలయాల ముందు వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు..**




ఉదయం న్యూస్ :దేవనకొండ అక్టోబర్ 24

అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జె.సుధాకర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల వ్యాప్తంగా పి.కోటకొండ, తేర్నెకల్, కరివేముల, దేవనకొండ సచివాలయాల ముందు వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా రైతులతో కలిసి సోమవారం నాడు అన్ని రాజకీయ పార్టీలకతీతంగా రైతులతో కలిసి భారీ ర్యాలీ అనంతరం వ్యవసాయ కార్యాలయం మరియు తాసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అశోక్,సూరి, మా భాష సుధాకర్, సుభాన్ వై.శేఖర్,వీరంజి,రామంజి,జె.హరిశ్చంద్ర, నరసింహులు, రషీద్, కె.భాస్కర్,మాబాష, మద్దిలేటి ,రాజు,మాదన్న,రాజేష్,గిడ్డయ్య,బాషా తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంలో ప్రయాణికులు మృతి చెందడం బాధాకరం మండల కన్వీనర్ ఖాసీం వలి

నందవరం(ఉదయం న్యూస్)



కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బస్సు దగ్ధమై పలువురు ప్రయాణికులు మృతిచెందడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఖాసీంవలి,బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ చిన్న రాముడు,సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్ లు అన్నారు.ఎమ్మెల్యే బివి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండలం కమిటీ తరుపున మృతులకు సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ప్రమాద ఘటనపై ప్రభుత్వం అన్ని రకాల సహాయక చర్యలను చేపట్టిందని గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు,నది కైరవాడి వీరేష్,రాయచోటి రామకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కోటి సంతకాల రచ్చబండ తో వైకాపా రణభేరి.

**రాయచోటి, అక్టోబర్ 24: (ఉదయం ప్రతినిధి)**

కోటి సంతకాల రచ్చబండతో వైకాపా రణభేరి మోగిస్తోందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెంలో వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూకూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడుచున్నారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం. పిలుపునిచ్చారు.జగన్ 2.0లో కార్యకర్తలే బలం %-% ఎక్కడైనా కష్టమొస్తే తోడుంటా: శ్రీకాంత్ రెడ్డి భరోసా ఇచ్చారుచిన్నమండెం మండలం చిన్నమండెం, దేవగుడిపల్లె, చినర్సుపల్లె గ్రామాల ప్రజలు , వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో జరిగిన రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు.కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యను కార్పొరేట్ హస్తాలకు అప్పగించే కుట్రలో భాగంగా పనిచేస్తోందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలం లోని చిన్నమండెం, దేవగుడిపల్లె,చినర్సుపల్లె గ్రామాల ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల



సేకరణ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి,మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ పేరుతో ప్రజా ఆస్తులను దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వనరులు, భూములు, మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వానివే నని,లాభం మాత్రం ప్రైవేటుకు %-% ఇదెక్కడి నీతినిబంధన? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి పేద కుటుంబానికి వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఇప్పుడు బినామీల హస్తాల్లోకి జారే ప్రమాదంలో ఉన్నాయన్నారు. పిపిపి విధానం పేరుతో మెడికల్ విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇది సాధారణ విద్యార్థులకు వైద్య విద్యను పూర్తిగా దూరం చేసే నిర్ణయంగా పేర్కొన్నారు.ఎన్నికల ముందు మాయమాటలతో ప్రజలను కూటమిపార్టీలు మభ్యపెట్టారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, వాగ్దానాలు విస్మరించార న్నారు. జగన్ హయాంలో ప్రజల జీవితాలను తాకిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు.ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదన్నారు.చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు.కానీ కూటమి ప్రభుత్వం వారి

భవిష్యత్తును ,ఆశలను అడియాశలును చేస్తోందన్నారు.మహిళలకు నెలకు రూ1500 %-% మాట ఇచ్చార18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ1500/-ఇస్తామన్నారు.కానీ ఇప్పటికీ ఆ హామీ ఎక్కడా కనిపించదు. పత్రికల్లో లేదు, బడ్జెట్లలో లేదన్నారు.మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు.ఈ ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలో కూడా సదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయమన్నారు.

# ఈనెల 28వ తేది ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపు

**ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచిన పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీ నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు నేడు స్థానిక కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నేడు ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి మరియు వైసీపీ నేతలు మాట్లాడుతూ... ప్రధానంగా విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడిచారని , మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ప్రజా ఉద్యమం నిరసన



ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం కేవలం దాచుకో.. దోచుకో అనే ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం కొంతైనా లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య విద్యను పేద, మద్య తరగతి విద్యార్థులకు చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తే... వాటిని అమలు కాకుండా అడ్డుకుంటూ పిపిపి విధానానికి తెరలేపడం దుర్మార్గమైన చర్యలని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేసేందుకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. కోటి సంతకాల సేకరణ లేఖలను ... రాష్ట్ర గవర్నర్ కు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందజేసి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన వెనక్కి తీసుకోవాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయినాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి

ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ శశికళ రెడ్డి, అంటే మేధావులు సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, అధికార ప్రతినిధిఅనిల్ అమృత రాజ్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు కారు రవి కుమార్, నంద్యాల జిల్లా వైసీపీ సెక్రెటరీ దేవనగర్ భాష, నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ నంద్యాల జిల్లా లీగల్ సెల్లుఅధ్యక్షుడు రామసుబ్బయ్య , జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, జిల్లా వైసీపీ సెక్రెటరీ హరి, కౌన్సిలర్స్ కృష్ణమోహన్ మేస చంద్రశేఖర్ చంద్రశేఖర్ రెడ్డి కలాం భాష, చింపింగ్ బషీద్ కో ఆప్షన్ సభ్యులు సలముల్లా, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్, మునయ్య, సాయిరాం రెడ్డి జాకీర్ హుస్సేన్,తదితరులు రహమతుల్లా, ఎద్దు రవి, జిల్లా సెక్రెటరీ అశోక్ రెడ్డి,పార్థుడు, పైలట్, కుమ్మరి రాముడు, శంకర్ నాయక్,సీతార శ్రీను తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం మా మంచి ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యం.

**నంద్యాల జిల్లాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటనలతో మినరల్ వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం, భూమి పూజలు.**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మా ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెలుతుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

శుక్రవారం నంద్యాల జిల్లాలోనీ నందికొట్కూరు, శ్రీశైలం, నంద్యాల, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటనలతో ఎంపీ నిధులతో చేపట్టిన మినరల్ వాటర్ ఫ్లాంట్లు, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. మరికొన్ని పనులకు భూమి పూజలు చేశారు.

నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడ్యాల మండలం భాస్కా పురం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ఫ్లాంట్, జూపాడుబంగ్లా



మండలం రామ సముద్రం గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ఫ్లాంట్, మండల కేంద్రమైన పాములపాడు ఎస్. సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ఫ్లాంట్, శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం శ్రీనగర్ గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ఫ్లాంట్, పాణ్యం నియోజకవర్గం కొండజూటూరు గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన ఆర్ ఓ ఫాంట్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అదేవిధంగా నంద్యాల ఎన్ జీ ఓ కాలనీలో ఏరో కిడ్స్ మాడల్ స్కూల్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. అలాగే పాణ్యం మండలం మద్దూరు గ్రామం లో రూ. 5లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, మండల కేంద్రం పాణ్యంలోని దొంగు రస్తా రూ. 9 లక్షలతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డు ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ తరిగోపుల నాగేశ్వరావు,

బి ఎస్ ఎన్ ఎస్ టెలికామ్ సంస్థ సలహాకమిటీ సభ్యులు కురువ రమేష్. పాణ్యం శ్రీనివాస యాదవ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, పాములపాడు టీడీపీ నాయకులు గాండ్ల రవి. గాండ్ల సురేష్ .కే వెంకటేశ్వర్లు. టేకూరి సాయి. అన్వర్ భాష. పాములపాడు సర్పంచ్ భాగ్యమ్మ. రాజశేఖర్. కురువ ఎల్లయ్య. సాయికుమార్. మిట్టకందాల చింతల కుమార్, పాణ్యం మండలం మద్దూరు గణపం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి సమావేశం

**ఉత్తేజిత ఉదయం న్యూస్**

అక్టోబర్ 24వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది.

ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడుగారి అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, శ్రీ ఎ.వి.రమణ, శ్రీమతి బి. రవణమ్మ, శ్రీమతి జి. లక్ష్మీశ్వరి, శ్రీమతి కె.కాంతివర్ధిని, శ్రీశంకరశెట్టిపిచ్చయ్య, శ్రీజె.రేఖాగౌడ్, శ్రీ ఎ.అనిల్‌కుమార్, శ్రీ డి. వెంకటేశ్వర్లు, శ్రీ బి. వెంకటసుబ్బారావు, శ్రీ సిహెచ్ కాశీనాథ్, శ్రీ యం.మురళీధర్, శ్రీమతి సుబ్బలక్ష్మి, శ్రీ పి.యు. శివమ్మ, శ్రీమతి జి. శ్రీదేవి మరియు ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ కె.నాగమల్లేశ్వరరావు, శ్రీ వి. కోటారెడ్డి, శ్రీ బి.చంద్రమౌళీశ్వరరెడ్డి, శ్రీ కె. సుధాకరరెడ్డి, శ్రీ వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి




శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన, అన్నప్రసాదవితరణ, ఆలయ ఆదాయవ్యయాలను వివరించారు. అలాగే దేవస్థానం భక్తులకు ఏర్పాటు చేస్తున్న దర్శన,వసతి సదుపాయాలు, మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు తదితర అంశాలను వివరించారు.

అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడుగారు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అలాగే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య భక్తులకు మెరుగైన దర్శన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు. నూతనంగా ప్రవేశపెట్టబడిన , అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయాలన్నారు.

ఈ కార్యక్రమములో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు ప్రమాదం ట్రావెల్స్ సంస్థలపై: రామచందర్ రావు సీరియస్?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మరల జరగకుండా ప్రభుత్వం సమగ్ర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని రామచందర్ రావు వెల్లడించారు.

విషాదకరం: బీజేపీఎల్పీ నేత

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్ ఘటనలో ఎక్కువ సంఖ్యలో మృతులు ఉండటం విషాదకరమన్నారు. మృతులకు తీవ్ర సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఎక్సైజ్ శాఖలో నకిలీ మద్యం గుర్తింపుకు “ఏపీ ఎక్సైజ్ సురక్ష’ యాప్ ప్రారంభం

**ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, అక్టోబర్ 24 :**



నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు తన కార్యాలయంలో శుక్రవారం ‘ఏపీ ఎక్సైజ్ సురక్ష’ మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖలో నకిలీ మద్యం గుర్తించడానికి ఈ యాప్‌ను ఎక్సైజ్ శాఖ అధికారులు అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రజల సురక్ష మరియు మద్య సంబంధిత నేరాలను అరికట్టడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నరు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నాణ్యత లేని నకిలీ మద్యాన్ని విక్రయించి కోట్లు సంపాదించారని, ఎంతోమంది ప్రజల ప్రాణాలను బలి తీసుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ అన్ని రంగాల్లో జాగ్రత్తలు తీసుకుంటుందని అన్నారు. నకిలీ మద్యాన్ని నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. నకిలీ మద్యం వల్ల జరుగుతున్న హానులను దృష్టికి తీసుకుని, ఈ యాప్ ప్రారంభం చేయడం జరిగింది. ప్రజలు ఈ యాప్ ద్వారా మద్య బాటిల్స్‌పై %ఉ=% కోడ్ స్కాన్ చేసి, అసలైనదా, నకిలీదా అని తెలుసుకోవచ్చు.

ఈ యాప్ %ూఅనతీశీఱ‌ం% మరియు %ఱూ% ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉందని, దీని ద్వారా మద్యం యొక్క మూలం, మాన్యుఫాక్చరింగ్ డేట్, ఎక్స్‌పైరీ వివరాలు తెలుస్తాయని వివరించారు. ఎక్సైజ్ సూపరిండెంట్ మణికంఠ మాట్లాడుతూ, “ఈ యాప్ ఆధారంగా ప్రజలు నకిలీ మద్యం గుర్తించి, సమస్యలు ఎదురైతే యాప్‌లోనే ఫిర్యాదు నమోదు చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి” అని తెలిపారు. కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ సీఐ సోమయ్య, సిబ్బంది, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పొగాకు రహిత విద్యాసంస్థలే లక్ష్యం:

**ఉదయం న్యూస్ శిరివెళ్ళ:-**




శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక ఆసుపత్రి నందు టొబాకో కంట్రోల్ జిల్లా కోఆర్డినేటర్ చిన్న వీరన్న ఆరోగ్య సిబ్బందికి పొగాకు వినియోగం వలన విద్యార్థుల్లో కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. దేశవ్యాప్తంగా పాఠశాలలు కళాశాలలో మరియు ఇతర విద్యాసంస్థలు పొగాకు రహిత వాతావరణం సృష్టించడమే లక్ష్యమని తెలిపారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర మరియు జిల్లాస్థాయి పొగాకు నియంత్రణ, సెల్ఫ్, పౌర సమాజ సంస్థలు మరియు విద్యా మంత్రిత్వ శాఖ సమన్వయంతో ఉంటాయని తెలిపారు. పొగాకు ఉత్పత్తులను మానుకోవాలనుకునే వారికి నికోటిన్ ప్యాచెస్ ,మరియు నికోటిన్ మాత్రలు ఉచితంగా సర్వజన ఆసుపత్రి నందు సంబంధిత వైద్యాధికారుల సూచనల మేరకు తీసుకోవచ్చని తెలిపారు. తదనంతరము సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పొగాకు నియంత్రణపై సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ,సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి ,పిహెచ్ఎన్ సరస్వతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదం: 19 మృతదేహాల వెలికితీత: ప్రాణాలతో బయటపడింది వీరే!

**కర్నూల్, ఉదయం న్యూస్**

కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదంహైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధంబైక్‌ను ఢీకొట్టడంతోనే ప్రమాదం.కర్నూలు జిల్లా చిన్న టేకూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 19 మంది ప్రయాణికుల మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. పూర్తిగా దగ్ధమైన బస్సు నుంచి 19 మృతదేహాలను వెలికితీశారు.

ఈ ఘోర ప్రమాదం నుంచి పలువురు ప్రయాణికులు సురక్షితంగా బయట పడగలిగారు. వారిలో ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన ఎం. సత్యనారాయణ, హైదరాబాద్ లోని మియాపూర్‌కు చెందిన జయసూర్య, హయత్‌నగర్‌కు చెందిన నవీన్ కుమార్, బెంగళూరుకు చెందిన సరస్వతీ నిహారిక ఉన్నారు. వీరితో పాటు నెల్లూరు జిల్లా కొత్తపేటకు చెందిన నీలకుర్తి రమేశ్, ఆయన భార్య శ్రీలక్ష్మి, కుమార్తె జస్విత,కుమారుడు అభిరామ్, అలాగే నెల్లూరుకే చెందిన కాపరి అశోక్, కాపరి శ్రీహర్ష ప్రాణాలతోబయటపడ్డారు. మరికొందరు కూడా సురక్షితంగా ఉన్నారని, వారి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

# అన్న ప్రసాద పథకానికి విరాళం




**ఉదయం న్యూస్** (శ్రీశైలం ప్రతినిధి )అక్టోబర్ 24వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో నిత్య అన్నదాన పథకానికి దాతలు శ్రీ ధనంజయ, మదనపల్లి వారు ఈ రోజు ( 23.10.2025)న అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,011 /- లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, పులిహోర లడ్డు ప్రసాదాలు, శేషవస్త్రం శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు అయ్యన్న చేతుల మీదుగా అందజేయబడ్డాయి

# ట్రావెల్స్ ఓనర్లూ ఇకపై హత్య కేసులు పెడతాం?




మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్.?


హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన. నిర్లక్ష్యంగా ఉంటే ట్రావెల్స్ యజమానులపై హత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక?

ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్ లేని బస్సులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ.

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో బస్సు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.






ఇందుకోసం 7న మరోసారి మంత్రివర్గ సమావేశం

2028 జూన్ నాటికి ఎస్సెల్బీసీ టన్నెల్ పూర్తి

1,500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ ప్లాంట్‌కు తీర్మానం

క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి

# హైకోర్టు తీర్పు తర్వాతే స్థానికంపై నిర్ణయం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికే హైకోర్టు మధ్యంతర తీర్పు, సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో.. న్యాయ నిపుణుల సలహాలు, సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని క్యాబినెట్ నిర్ణయించింది. బీసీలకు 42% రిజర్వేషన్ల అంశం వచ్చే నెల 3న హైకోర్టులో విచారణకు రానుంది కాబట్టి.. ఆ రోజున వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. వచ్చే నెల 7న రాష్ట్ర మంత్రివర్గం మరోసారి సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నందున.. ఈ సమావేశానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరు కాలేదు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేస్తూ ఆర్డినెన్స్

"స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలగించాలని మంత్రిమండలి నిర్ణయించింది. అసెంబ్లీ ప్రొరోగ్ అయినందున చట్ట సవరణకు గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్స్ తేవాల్సి ఉంటుంది. ఆర్డినెన్స్ ప్రతిపాదన దస్త్రాన్ని మంత్రివర్గం ఆమోదించింది.

టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా..

ప్రపంచంలోనే పొడవైన ఎస్సెల్బీసీ సొరంగం పనులను పునరుద్ధరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మిగిలిన సొరంగం పనులను అత్యాధునిక డ్రిల్లింగ్ నైపుణ్యంతో చేపట్టాలని నిర్ణయించింది. గ్రావిటీ ద్వారా 3.50 లక్షల ఎకరాలకు నీళ్లను అందించటంతో పాటు.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించే ఎస్సెల్బీసీ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని తీర్మానించింది. ఇప్పటి వరకు సొరంగం తవ్వకానికి వాడిన టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా.. అధునాతన డ్రిల్లింగ్ పద్ధతులను అనుసరించేందుకు క్యాబినెట్ అనుమతించింది. అంచనా వ్యయంలో ఎలాంటి మార్పు లేకుండా.. మిగిలిన పనులు కూడా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు ఏజెన్సీ ముందుకొచ్చింది. అదే కాంట్రాక్టు కంపెనీకి సొరంగం తవ్వకం పూర్తి చేసే పనులు అప్పగించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.




# కాల్పులకు గురైన గోరక్షకుడిపైనే నిందలా!

**రామచందర్‌రావు మండిపాటు డీజీపీని కలిసేందుకు వెళ్తుండగా ఆయనతో సహా భాజపా నేతల అరెస్టు**

హైదరాబాద్: తెలంగాణలో ఉన్నది రేవంత్‌రెడ్డి సర్కారా.. రేవంతుద్దీన్ సర్కారా అర్థంకావడం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. గోరక్షకుడు ప్రశాంత్(సోనుసింగ్)పై ఆవుల అక్రమ రవాణా చేస్తున్న మాఫియా కాల్పులు జరిపితే రాష్ట్ర ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోకుండా.. గోరక్షకుడిపైనే నిందారోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. కాల్పుల ఘటనపై గురువారం డీజీపీని కలిసి వినతిపత్రం అందించేందుకు రామచందర్‌రావు, భాజపా నాయకులు పెద్దఎత్తున తరలివస్తుండగా.. మధ్య మండలం డీసీపీ శిల్పవల్లి ఆధ్వర్యంలో పోలీసులు వారిని గన్‌పార్కు వద్దనే అడ్డుకున్నారు. ఈ క్రమంలో జట్లుగా విడిపోయిన భాజపా నేతలు డీజీపీ కార్యాలయం వైపు పరుగు తీశారు. పలువురు మహిళా నేతలు కార్యాలయం గేటు ఎక్కడానికి యత్నించారు. పోలీసులు వారిని పట్టుకొని స్థానిక ఠాణాలకు తరలించారు. ఎంపీ ఈటల రాజేందర్‌ను గన్‌పార్కు వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. "సోనుసింగ్ ఈ కేసు సెటిల్‌మెంట్ కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోంది. ఈ ఘటనకు బాధ్యులైన ఎంఐఎం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు. ఎంపీ ఈటల మాట్లాడుతూ... 'కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి గన్ కల్చర్ మొదలైంది. గోవుల అక్రమ రవాణాపై గోరక్షకులు సమాచారం ఇస్తున్నా పోలీసులు స్పందించడం లేదు. అందువల్ల వారే స్వయంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు' అని పేర్కొన్నారు. రామచందర్‌రావును పోలీసులు అసెంబ్లీ గేటు 1 వద్ద అడ్డుకుని, పోలీసు వ్యాను ఎక్కించారు. అయితే ఆ వాహనం ఎంతసేపటికీ కదలకుండా మొరాయించింది. పోలీసులు కాసేపు తోయడంతో ఎట్టకేలకు స్టార్ట్ అయ్యింది.

## రైతులకు రాయితీ విత్తనాలను అందచేయాలి..!

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



రైతులకు సబ్సిడీతో నాణ్యమైన విత్తనపు శనగలను వెంటనే అందించాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు 50 శాతం సబ్సిడీతో శనగలను వెంటనే ఇవ్వాలనన్నారు. వైయస్సార్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం, మైదుకూరు నియోజకవర్గాలలో ఈ రబీ సీజన్లో 2 లక్షల ఎకరాలలో శనగ పంట సాగు చేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని, రైతులకు ఇప్పటివరకు రాయితీతో కూడిన శనగలను ఇవ్వకపోవడం డబుల్ ఇంజన్ సర్కార్ గా చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి వ్యవసాయం పైన ఏ విధమైన శ్రద్ధ ఉన్నదో అర్థమవుతోందని, రైతుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర కమిటీ వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం రబీ సీజన్లో రైతులకు కావలసిన శనగలు, మినుములు, నువ్వులు , ఇతర అన్ని రకాల విత్తనాలను 50 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. జిల్లాకు కేటాయించిన 37,771క్వింటాళ్ళ విత్తనపు శనగలు రైతులకు ఏమాత్రం సరిపోవని, రైతులు ప్రైవేట్ వ్యాపారుల దగ్గర నాసిరకం విత్తనాలను కొని నష్టపోకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన, జిల్లా అధికార యంత్రాంగం పైన, వ్యవసాయ అధికారుల పైన ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాకు కేటాయించిన విత్తనపు శనగలు ఏమాత్రం సరిపోవని ప్రస్తుత కేటాయింపుకు సమానంగా అదనపు కేటాయింపు శనగలు జిల్లాకు వస్తే తప్ప రైతులకు సరిపోవని, రైతులకు అవసరమైనంత మేరకు 50 శాతం సబ్సిడీతో శనగలను, ఇతర విత్తనాలను, ఎరువులను అందించాలని కోరారు. అలాగే జిల్లాలో మినుము పంటను చాలా మండలంలో రైతులు సాగు చేశారని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు మినుము పంట కూడా పూర్తిగా దెబ్బతిన్నదని, రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో మినుము విత్తనాలు పంపిణీ చేయాలని, అలాగే జిల్లాలోని పెద్ద బళ్ళారి ఉల్లి వేసిన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రెడ్డి సంఘం అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## కరెంట్ షాక్ కు గురై గేదెలు మరణించిన రైతులను పరామర్శించిన

ఉదయం న్యూస్ వనపర్తి



గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం కరెంట్ షాక్ తో పూసల చెరువు దగ్గర ఎనిమిది గేదెలు మరణించిన విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గారు రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి లను పరామర్శించారు. మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి లకు ఆదిత్య రెడ్డి గారు ఆర్థిక సహాయం అందజేశారు. జరిగిన సంఘటన గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 25 గేదలను మేపుకుంటూ వెళుతుండగా గేదెలు చెరువులో ఈతపడుతూ వస్తుండగా 17 గేదెలు ఒడ్డుకు చేరుకోగా 8 గేదెలు మాత్రం కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మరణించాయని తెలిపారు. ఇట్టి విషయాన్ని ఆదిత్య రెడ్డి గారు మండల వెటర్నరీ డాక్టర్లతో,ఎంఆర్ఓ తో, విద్యుత్ ఉన్నతాధికారులతో జరిగిన నష్టాన్నిఆదిత్య రెడ్డి గారు వివరించి ప్రభుత్వం తరఫున రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, గోపాల్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున,వనపర్తి మండల్ %చీూఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి, పర్వతాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పడేనా

**రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్**

**చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు**

వాషింగ్టన్:రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.



# సీతాఫలం తింటే గుండెకి మంచిదా..



శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి మేలు చేసే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. ఈ పండులో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ పండు తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

సీతాఫలంలో పోషకాలు.. సీతాఫలంలో ఎన్నో విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఎ కళ్ళు, ఎముకలు, ఇమ్యూనిటీకి మంచిది.

గుండెకి.. సీతాఫలంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. రోజూ సీతాఫలం తింటే ధమనులు క్లీన్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదం దూరమవుతుంది.

ఐరన్ కంటెంట్.. సీతాఫలంలో ఐరన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల సీతాఫలంలో 6.7 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రోజువారీ అవసరమైన ఐరన్‌లో 36 శాతం ఉంటుంది. రోజూ సీతాఫలాన్ని తింటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. దీంతో రక్తహీనత వంటి సమస్యలు దూరమవుతాయి. అందుకే, ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ పండు తినాలి.

క్యాన్సర్..క్యాన్సర్ సమస్యని దూరం చేసేందుకు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. అందులో భాగంగా యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. ఇది క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడుతుంది. సీతాఫలం తింటే క్యాన్సర్ ఉన్నవారికి చాలా మంచిది. సీతాఫలంలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, జింక్, రాగి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలు, మొటిమలు, అలర్జీలు, ఇతర చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

# జపనీస్ బనానా డైట్..




జపనీస్ బనానా డైట్.. ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గుతారట.. బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అందులో ఎన్నో డైట్స్ ఉన్నాయి. హెర్బల్ జ్యూస్‌లు, హెర్బల్ టీలు, సలాడ్స్ తినడం, ఫుడ్‌ని స్కిప్ చేయడం వంటివి చేస్తారు. వీటితో పాటు అరటిపండ్లు తింటే కూడా బరువు పెరుగుతారని అంటారు. కానీ, వీటిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఉదయాన్నే అరటిపండ్లు.. జపాన్‌లో ఉదయాన్నే నీటిని తాగాలి. రూమ్ టెంపరేచర్‌లో ఉన్న నీరు. తర్వాత అరటిపండ్లతో అక్కడివారు వారి రోజుని ప్రారంభిస్తారు. ఉదయాన్నే వారి కడుపు నిండా ఈ పండుని తింటారు. 2, 3 అరటి పండ్లు తిన్నాక చాలా మందికి కడుపు నిండుగా ఉంటుంది.దీంతో రోజుకి సరిపడా పోషకాహారం అందినట్లుగా అవుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కాబట్టి, బరువు తగ్గుతారు. వీటితో పాటు మరికొన్ని కూడా ఫాలో అవ్వాలి. 8 తర్వాత.. ఇక రాత్రి 8 తర్వాత ఎలాంటి ఫుడ్ తీసుకోవద్దు. ముఖ్యంగా స్వీట్స్ అస్సలు తినొద్దు. వీటితో పాటు పాలు, పాల ఉత్పత్తులు, ఆల్కహాల్, కెఫిన్‌కి దూరంగా ఉండాలి. రాత్రుళ్ళు తక్కువగా తింటే హాయిగా నిద్రపడుతుంది. దీంతో బాడీకి రెస్ట్ అందుతుంది. దీంతో పాటు నీరు కూడా ఎక్కువగా తీసుకోవాలి.

ఎలా పనిచేస్తుంది.. బరువు తగ్గడంలో ఉదయాన్నే అరటిపండు తిని, రాత్రుళ్ళు స్నాక్స్ తినకపోవడం అనేది మంచి ప్రభావాన్ని తీసుకొస్తుంది. అరటిపండులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయి. ఇవి హెల్దీగా ఉదయాన్నే బూస్ట్‌ని అందిస్తాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది.











నిపుణుల ప్రకారం.. అయితే, ఉదయాన్నే అరటిపండు తినడం అందరికీ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. అరటిపండ్లు పోషకాలతో నిండి ఉన్నప్పటికీ బ్రేక్‌ఫాస్ట్ బదులు తింటే పూర్తిగా పోషకాహారం అందినట్లు కాదు. ఇందుకోసం ఎక్కువ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్, హెూల్ గ్రెయిన్స్ తినాలి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఈ డైట్‌లో వర్కౌట్ చేయకపోయినా పర్లేదు. లేదు మీరు వాకింగ్, జాగింగ్ చేసినా బానే ఉంటుంది. హ్యాపీగా ఈ డైట్‌లో తింటూనే బరువు తగ్గండి.

# అన్‌వాంటెడ్ హెయిర్ దూరమవుతుంది

చాలా మందికి ఫేస్‌పై అన్ వాంటెడ్ హెయిర్ ఉంటుంది. ఇది చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. మగవారికి గడ్డం పెరగడం కామన్. అది వారికి అందంగా ఉంటుంది. కానీ, కొంతమంది ఆడవారికి హార్మోన్స్ ప్రాబ్లమ్ వల్ల చాలా మందికి అవాంఛిత













రోమాలు వస్తాయి. గడ్డం దగ్గర పెదవుల పైన ఇలా వస్తుంటుంది. దీని వల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యని దూరం చేసేందుకు ప్రతిసారి పార్లర్స్ వెళ్తుంటారు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..!

కారణాలు.. చాలా మందికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, జన్యుశాస్త్రం కారణంగా అవాంఛిత రోమాలు వస్తుంటాయి. వీటిని దూరం చేసేందుకు ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి.

బొప్పాయి మాస్క్.. బొప్పాయి, పసుపు మాస్క్ కూడా జుట్టు కుదుళ్ళని బలహీనపరుస్తుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. పండిన బొప్పాయి పండుని పేస్టులా చేయండి. ఇందులో పసుపుతో కలపి మాస్క్‌లా చేయండి. దీనిని ఫేస్‌పై అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. షుగర్, లెమన్ స్క్రబ్.. చక్కెర, నిమ్మరసంతో తయారు చేసిన స్క్రబ్ కూడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ముఖంపై వెంట్రు కల్ని దూరం చేస్తుంది. ఈ ప్యాక్ కోసం చక్కెర, నిమ్మరసాన్ని బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖంపై స్క్రబ్ చేయండి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.

ఎగ్ మాస్క్.. చర్మాన్ని బిగుతుగా మార్చే గుణాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డులోని తెల్లసొనలో కొద్దిగా చక్కెర పిండి, మొక్కజొన్న పిండి వేసి మాస్క్‌లా వేయండి. ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత పీల్ మాస్క్‌లా తీసేయండి. దీని వల్ల ఫేషియల్ హెయిర్ దూరమై చర్మం ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అన్ వాంటెడ్ హెయిర్‌ని రిమూవ్ చేయడంలో ఈ రెండు కూడా చాలా బాగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. పాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తాయి. ఈ రెండింటిని కలిపి సమస్య ఉన్న దగ్గర అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి. ఓట్స్, అరటిపండు.. ఓట్స్‌లో అరటిపండు కలపాలి. దీనిని స్క్రబ్‌లా చేయొచ్చు. ముందుగా ఈ రెండింటిని బాగా కలిపి ముకానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.


# ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..





పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.

ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు రాలే సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి.



తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి.



కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి. తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత నూనెని చల్లారనివ్వండి. ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.



ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

# అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!



ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.



జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మటర్ మసాల వంటి రిచ్ గ్రీవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉండికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది. జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.



పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.



శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.



# పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..





పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే.. వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.

జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది.

చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది.

దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది. దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.










ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం. పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్టికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.

ఉదయం న్యూస్
Postal Licence No. LX/KLO-52(D) 2018 - 2020
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఫ్లాపుల్లో అండగా నిలబడిన స్నేహితుడు



"కెరీర్ ఆరంభంలో వరుస విజయాలొచ్చాయి. కానీ ఒక తప్పు వల్ల ఓ ఫ్లాప్ వచ్చింది. ఆ వెంటనే సినిమాలపై గ్రిప్ కోల్పోయాను. అప్పట్లో త్రివిక్రమ్ శ్రీనివాస్ అండగా నిలిచాడు. అప్పటివరకు ఆయనెవరూ కూడా నాకు తెలీదు. సక్సెస్‌లో చాలామంది చేరుతారు. కానీ ఫెయి ల్యూర్‌లో తోడుగా నిలిచిన నా ఆత్మబంధువు త్రివిక్రమ్," అని భావోద్వేగంగా ప్రసంగించారు పవన్ కళ్యాణ్. "పెద్ద డైరెక్టర్లు లేని కారణంగా ఎక్కువగా రీమేక్‌లే చేశా. నన్ను నమ్మిన వారిని కాపాడుకోవాలంటే డబ్బు అవసరం. అందుకే ఆ నిర్ణయం తీసుకున్నా," అని తెలిపారు.

కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునేవాడే అసలైన స్నేహితుడు.. త్రివిక్రమ్ తనకు దేవుడిచ్చిన ఫ్రెండ్ అని అన్నారు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్. హైదరాబాద్‌లో నిర్వహించిన 'హరిహర వీరమల్లు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తన సినీ కెరీర్ గురించి, పడిన కష్టాల గురించి చెబుతూ పవన్ ఎమోషనల్ అయ్యారు. 'కెరీర్ మొదట్లోనే వరుసగా హిట్లు కొట్టాను. ఆ సమయంలో నేను ఓ తప్పు చేయడం వల్ల ఫ్లాప్ వచ్చింది. దీంతో సినిమాలపై గ్రిప్ కోల్పోయా. ఎలాంటి స్క్రిప్ట్ ఎంచుకోవాలో అర్థం కాలేదు. అప్పుడు నాకు అండగా నిలబడ్డాడు త్రివిక్రమ్ శ్రీనివాస్ . అప్పటివరకు తానెవరో కూడా నాకు తెలీదు. కానీ నా కోసం అండగా నిలబడి 'జల్సా' తీశాడు. దీంతో నేను మళ్లీ పుంజుకోగలిగాను. సక్సెస్‌లో ఉన్నప్పుడు ఎవరైనా వెతుక్కుంటూ వస్తారు. కానీ అపజయాల్లో నన్ను వెతుక్కుంటూ వచ్చిన నా మిత్రుడు, ఆత్మబంధువు త్రివిక్రమ్ శ్రీనివాస్. నాకు పెద్ద డైరెక్టర్లు లేరు. అందుకే నేను ఎక్కువగా రీమేక్ సినిమాలు చేస్తున్నాను. కొత్త సినిమాలు చేసి ఒకవేళ ఫ్లాప్ అయితే నన్ను నమ్ముకున్న వారి పరిస్థితి ఏంటి అని ఆలోచిస్తా. నా పార్టీని నడపాలి. కుటుంబాన్ని పోషించాలి. నిర్మాతలను కాపాడుకోవాలి. ఇన్నీ చేయాలంటే దానికి డబ్బులు కావాలి. రీమేక్‌లు చేస్తే ఎంతో కొంత డబ్బులు కచ్చితంగా వస్తాయని వాటిని చేశా' అని భావోద్వేగంగా ప్రసంగించారు పవన్ కళ్యాణ్. 'సినీ ఇండస్ట్రీకి వచ్చి సుమారు 30 ఏళ్లు అయిపోయింది. నాకు వయసు పెరిగిందేమో గానీ గుండెల్లో చేవ మాత్రం అలాగే ఉంది. 'గబ్బర్‌సింగ్' టైమ్ అన్నా ఒక్క హిట్టు ఇవ్వమని ఓ ఫ్యాన్ రిక్వెస్ట్ చేశాడు. అప్పుడు హరీశ్ శంకర్ వల్ల ఆ కోరిక తీరింది. 'హరిహర వీరమల్లు' కూడా చాలా క్లిష్టమైన టైమ్‌లో చేశాను. 'జానీ' ఫెయిల్ అయినప్పుడు కూడా ఫ్యాన్స్ నన్ను వదిలిపెట్ట లేదు. నేనెప్పుడూ బంధాలకే విలువ ఇస్తాను. కానీ ఇప్పుడు అన్ని బంధాలు ఆర్థికంగానే ముడిపడి ఉన్నాయి. నాకు ప్రధానితో కూడా చనువు ఉంది. అలాగని డబ్బులు రావు కదా. రికార్డులు కొట్టాలని నేను సినిమాల్లోకి రాలేదు. అసలు నటన నా లక్ష్యమే కాదు. సాధారణ వ్యక్తిగా జీవించాలన్నది నా కోరిక. కానీ అలా జరగలేదు. దీనికి నా అభిమానులే కార ణం. నా గుండె ల్లో అభిమానులు తప్ప ఎవరూ లేరు.' అన్నారు పవన్ కళ్యాణ్



## ఓటీటీలోకి వచ్చేస్తోన్న 'కన్నప్ప'

'కన్నప్ప' ప్రమోషన్లలో ఓటీటీ డీల్‌ను రిజెక్ట్ చేశానని ప్రకటించిన మంచు విష్ణు.. ఇప్పుడు యూటర్న్ తీసుకున్నట్టు కనిపిస్తోంది. జూన్ 27న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం.. జూలై 25న అంటే నెల రోజులు కూడా పూర్తవకముందే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. ప్రారంభంలో 10 వారాల తర్వాతే ఓటీటీలో విడుద ల చేస్తామన్న విష్ణు నిర్ణయాన్ని అప్పట్లో అంతా ప్రశంసిం చారు. కానీ థియేటర్లలో చిత్రం ఆడకపోవడంతో మనసు మార్చుకున్న ట్టు అర్థమవుతోంది. ఈవిషయంపై మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

మంచు విష్ణు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి నటించిన ' కన్నప్ప ' చిత్రం బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మోహన్‌బాబు, శరత్ కుమార్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, మధుబాల తదితర స్టార్లు నటించడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. అందుకు తగినట్లుగానే తొలిరోజు కాస్త మంచి కలెక్షన్లే రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు నుంచే చతికిలపడిపోయింది. దీనికంటే వారం రోజుల ముందు రిలీజైన 'కుబేర' కంటే తక్కువగా డే కలెక్షన్లలో ఢీలా పడిపోయింది. ఈ సినిమాని లేపాలని విష్ణు, మోహన్‌బాబు ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరికి సాధువుల కోసం ప్రత్యేక షో వేయించి వాళ్లు చెప్పిన టాక్‌ని ప్రచారం చేసుకున్నా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు పట్టించుకోలేదు. సుమారు రూ.200 కోట్లతో తెరకెక్కించిన ఈ చిత్రం కనీసం రూ.50 కోట్లు కూడా రాబట్టలేకపోయింది.

ఈ చిత్ర ప్రమోషన్లలో మంచు విష్ణు మాట్లాడుతూ.. 'కన్నప్ప'కు ఓటీటీ డీల్ వస్తే తాను రిజెక్ట్ చేశానని తెలిపారు. థియేటర్లో రిలీజైన 10 వారాల తర్వాతే ఓటీటీలోకి వచ్చేలా డీల్ చేసుకుంటామన్నారు. దీంతో అప్పట్లో విష్ణు ధైర్యాన్ని పలువురు కొనియాడారు. ఓటీటీల విషయంలో విష్ణు తీసుకున్న నిర్ణయం కరెక్టని అన్నారు. తీరా థియేటర్లలో 'కన్నప్ప' తేడా కొట్టేసరికి విష్ణు కూడా మనసు మార్చుకున్నారు. జూన్ 27న రిలీజైన ఈ చిత్రం జులై 25న అమెజాన్ ప్రైమ్‌లోకి వచ్చేస్తోంది. నెల రోజులు తిరగకముందే ఈ సినిమా ఓటీటీలోకి రావడం చర్చనీయాంశమైంది. అయితే దీనిపై 'కన్నప్ప' మేకర్స్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై మంచు మోహన్ బాబు, మంచు విష్ణు కలిసి 'కన్నప్ప' చిత్రాన్ని నిర్మించారు మహా భారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దీనికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్నీ ఈ చిత్రంపై అంచనాలు పెంచాయి. ముఖ్యంగా ప్రభాస్ 'రుద్ర' అనే పాత్రలో నటించడంతో దీనిపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. అయితే వాటిని నిలబెట్టుకోవడంలో ఈ చిత్రం విఫలమైంది. 'తిన్నడు' కథకి అనవసర హంగులు జతచేసి కథని పక్కదారి పట్టించారని, తొలి భాగంలో మితిమీరిన రొమాన్స్ చిరాకు తెప్పించిందని, భక్తి కథని కాస్తా రక్తి కథగా మార్చేశారని నెటిజన్లు మండిపడ్డారు.

'హరిహర వీరమల్లు' విడుదల సందర్భంగా డైరెక్టర్ క్రిష్ భావోద్వేగంగా స్పందించారు. "వీరమల్లు నిశ్శబ్దంగా కాదు.. సంకల్పంతో వస్తోంది. ఈ ప్రయాణం పవన్ కళ్యాణ్, ఏఎం రత్నం గార్ల అండతోనే సాధ్యమైంది," అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. చిత్రంలో తొలుత దర్శకుడిగా ఉన్న క్రిష్ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండటంతో తప్పుకున్న సంగతి తెలిసిందే. పవన్ తాజా ఈవెంట్లో క్రిష్‌ను మెచ్చుకోగా, క్రిష్ కూడా హుందాగా స్పందించడం పరిశ్రమలో పాజిటివ్ మూడ్‌కు ఉదాహరణగా నిలిచింది.

పవన్ కళ్యాణ్ , నిధి అగర్వాల్ జంటగా ఏఎం రత్నం నిర్మాణంలో తెరకెక్కిన ' హరిహర వీరమల్లు ' చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఐదేళ్లుగా సెట్స్ మీదున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జులై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం ఉదయం ప్రెస్‌మీట్, సాయంత్రం శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడిపై ప్రశంసలు కురిపించారు. 'క్రిష్ ఈ స్క్రిప్ట్ నాకు వినిపించినప్పుడే ఇది చాలా లోతైనదని అర్థమైంది. కృష్ణా తీరంలో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తానుల దగ్గరికి ఎలా వచ్చింది.. ఆ తర్వాత దాని ప్రయాణం ఎటు కొనసాగింది అన్న నేపథ్యంలో జరిగే కథ ఇది. క్రిష్ జాగర్లమూడి మంచి కాన్సెప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. అందుకు ఆయన్ని అభినందించి తీరాలి' అంటూ పవన్ మాట్లాడారు. ప్రీ రిలీజ్ ఈవెంట్లోనూ ఆయన క్రిష్ ప్రస్తావన తీసుకొచ్చి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా తాజాగా క్రిష్ జాగర్లమూడి 'హరిహర వీరమల్లు' చిత్రంపై స్పందిస్తూ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "వీరమల్లు' ఇప్పుడు ప్రపంచంలోకి అడుగుపెడుతోంది. నిశ్శబ్దంగా కాదు.. సంకల్పంతో. ప్రతి ఫ్రేమ్ వెనుకా చరిత్ర ప్రాధాన్యత, జ్వలించే అభిమానం ఉంది. ఈ ప్రయాణం ఆత్మతో కూడిన ఇద్దరు మహానుభావుల కారణంగానే సాధ్యమైంది. పవన్ కళ్యాణ్ గారు ఓ అసాధారణ శక్తి. సాధారణంగా కెమెరాలు పట్టలేని అగ్ని ఆయనలో ఉంది. ఆ శక్తికి మూలం ఓ సంకల్పం. ఆ అంకిత భావమే 'హరిహర వీరమల్లు'కి శరీరాన్ని, ఆత్మను ఇచ్చింది. ఈ చిత్రానికి ఊపిరి ఇచ్చింది ఆయనే. ఇక ఏ.ఎం. రత్నం గారు భారతీయ సినిమాకి కొన్ని గొప్ప అనుభవాలను అందించిన ఆర్కిటెక్ట్. భారీగా ఆలోచించడం, గందరగోళానికి గురికాకపోవడం, విశ్వాసంతో సినిమాల్నినిర్మించడం.. ఇవన్నీ ఆయనలోని సుగుణాలు. 'హరిహర వీరమల్లు' ఈరోజు ఈ స్థాయికి రావడానికి ఆయనే కారణం. ఈ సినిమాకు డైరెక్టర్‌గానే కాకుండా ఓ చరిత్ర పరిశోధకుడిగా, నమ్మలేని నిజాల్ని తవ్వితీసే సాధకుడిలా, ఓ ప్రపంచాన్ని నిర్మించాలన్న కలతో ముందగుడు వేసేవాడిగా, వినోదాన్ని, విజ్ఞానాన్ని సమకూర్చే సినిమా మీద నమ్మకం ఉన్నవాడిగా నాకొక పెద్ద యుద్ధాన్నే పరిచయం చేసింది. 'హరిహర వీరమల్లు' రిలీజ్ సందర్భంగా ఇద్దరు లెజెండ్స్ పవన్ కళ్యాణ్, ఏఎం రత్నం గార్లకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అంటూ క్రిష్ జాగర్లమూడి పేర్కొన్నారు.

సాధారణంగా సినిమాల నుంచి డైరెక్టర్ గానీ నటీనటులు గానీ మధ్యలో తప్పుకుంటే ఎదుటివారిపై విమర్శలు చేస్తూ రచ్చకీడుస్తుంటారు. అయితే 'హరిహర వీరమల్లు' విషయంలో మాత్రం ఇలా జరగకపోవడం ఆసక్తికరంగా మారింది. ప్రాజెక్టు ఆలస్యం అవుతోందన్న కారణంగా క్రిష్ మధ్యలోనే తప్పుకుని అనుష్కతో 'ఘాటి' చిత్రాన్ని తెరకెక్కించారు. దీంతో ఆయన స్థానంలో ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ డైరెక్షన్ బాధ్యతలు చేపట్టి 'వీరమల్లు' చిత్రాన్ని పూర్తిచేశారు. పవన్ తాజాగా ఈవెంట్లో మాట్లాడుతూ క్రిష్‌పై ప్రశంసలు కురిపించగా.. ఆయన కూడా అంతే హుందాగా వ్యవహరిస్తూ పవన్ కళ్యాణ్, ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపిస్తూ పోస్టు పెట్టారు.

## యుద్ధమే చేశా..





## గుర్తుపట్టలేనంతగా మారిపోయిన బోల్డ్ బ్యూటీ..

బోల్డ్ ఫ్యాషన్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉండే ఉర్ఫీ జావేద్ ఇప్పుడు ఓ డిఫరెంట్ ట్రాన్స్ఫర్మేషన్‌తో వార్తల్లోకెక్కారు. గతంలో వేసుకున్న ఫేస్ ఫిల్లర్స్ తప్పుగా ఉన్నాయని గుర్తించి, వాటిని డిస్సాల్వ్ చేయించుకుంది. ఈ ప్రక్రియ బాధాకరమైనదైనా, సహజంగా మారాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మంచి డాక్టర్‌ని వెతకడం సంప్రదించడం చాలా ముఖ్యమని.. మోసపూరిత క్లినిక్స్‌కి వెళ్లొద్దని సూచించారు. ఉర్ఫీ గుర్తుపట్టలేనంతగా మారిపోయినా, తన ధైర్యం పట్ల నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. ఉర్ఫీకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిత్ర విచిత్రమైన కాస్ట్యూమ్స్ ధరిస్తూ జనాల్లో ఎలాంటి జంకు లేకుండా తిరుగుతూ సెలబ్రిటీ అయిపోయింది బాలీవుడ్ బ్యూటీ ఉర్ఫీ జావేద్ . హిందీ బిగ్‌బాస్ ద్వారా ఫేమస్ అయిన ఈ మధ్యప్రదేశ్ అమ్మాయి ధరించే వెరైటీ దుస్తులకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె వేసుకునే కాస్ట్యూమ్స్ చూస్తే అసలు ఇలాంటివి కూడా వేసుకుంటారా అనిపించకమానదు. తన గురించి ఎవరేమనుకున్నా పట్టించుకోకుండా తనకు నచ్చిందే చేస్తుంది, నచ్చినట్లు ఉంటుంది. శ్రీశ్రీ.. కాదేదీ కవితకు అనర్హం అంటే.. ఉర్ఫీ మాత్రం కాదేదీ డ్రెస్‌కు అనర్హం అంటూ తన పంథాలో సాగిపోతుంటుంది. తన అందాలతో రెచ్చిపోతూ కుర్రకారును అలరించే ఉర్ఫీ.. తాజాగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. తన లిప్ ఫిల్లర్ రిమూవల్ సమయంలో తీసిన వీడియోను షేర్ చేయగా అందులో అందవిహీనంగా కనిపిస్తోంది. మొహమంతా ఉబ్బిపోయి గుర్తుపట్టలేని విధంగా మారిపోయింది. ఉర్ఫీ జావేద్ 9ఏళ్ల క్రితం లిప్ ఫిల్లర్స్‌ని ట్రై చేసింది. అది బెడిసికొట్టడంతో పెదాలు దారుణంగా మారిపోయింది. తాజాగా వాటిని మరో డాక్టర్ సాయంతో తీసివేయిం చుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోను ఉర్ఫీ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ 'ఇది ఫిల్టర్ కాదు' అంటూ క్యాప్షన్ ఇవ్వగా తెగ వైరల్ అయింది. అందులో కనిపించిన ఉర్ఫీ పూర్తిగా మారిపోయిన రూపంలో కనిపించింది. ఆమెని చూసిన వాళ్లు గుర్తుపట్టలేకపోయారు. ఇదే విషయాన్ని ఆమె స్పష్టం చేస్తూ తన ముఖానికి వేసుకున్న ఫేస్ ఫిల్లర్స్ వల్ల అసహజంగా మారిపోయానని, అవి తప్పుగా వేశారని గుర్తించి ఇప్పుడు తొలగించుకున్నానని చెప్పింది.

'ఫిల్లర్స్ డిస్సాల్వ్ చేయడం ఎంత బాధాకరమో అంతే అవసరం కూడా. ఇది చాలా బాధతో కూడిన ప్రక్రియ. అయినా సరే మళ్లీ సహజంగా ఉండేలా వేయించుకుంటా. నేను ఫిల్లర్స్‌కి వ్యతిరేకం అనుకోకండి. కానీ మంచి డాక్టర్ దగ్గర వేయించుకోవడం ముఖ్యం. మోసపూరిత క్లినిక్‌లో వేయించుకోవడం వల్లే నాకు ఇలాంటి పరిస్థితి ఎదురైంది. చివరికి డాక్టర్ రిక్సన్‌ని కలవడంతో నా సమస్యకు పరిష్కారం దొరికింది' అని ఇన్‌స్టాలో రాసుకొచ్చింది ఉర్ఫీ. ఈ మార్పు ద్వారా ఉర్ఫీ అందరికీ ఓ ముఖ్యమైన సందేశం ఇచ్చింది. "మీరు బ్యూటీ ట్రీట్మెంట్లు చేయించుకునే ముందు ఒక సర్టిఫైడ్, నిపుణులైన డాక్టర్‌ను మాత్రమే సంప్రదించండి. మోసం చేసే క్లినిక్స్‌కి వెళ్తే జీవితాంతం బాధపడాల్సి రావచ్చు" అంటూ హెచ్చరించింది. ఇలాంటి వాటి పట్ల ధైర్యంగా అవగాహన కల్పించినందుకు చాలామంది నెటిజన్లు ఆమెను ప్రశంసిస్తున్నారు.



## ఎంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు

ఓ ఒక్క మనిషి ఇష్టాఇష్టాలు వేరే మనిషితో మ్యాచ్ అవ్వవు. అయ్యాయి అని అనుకోవడం అపోహ మాత్ర మే. లేదబ్బా.. మా ఇద్దరివీ అవుతున్నాయి అని చాలా మందికి అనిపించొచ్చు కానీ.. అలా అయ్యాయని అనుకోవడంలోనే అభిప్రాయాలను పంచుకోవడం ఉంటుంది. ఒకర్నొకరు అర్థం చేసుకోవడం ఉంటుంది. భార్యకి ఒక డ్రెస్ నచ్చొచ్చు.. అది ఆమె ఎంతో ఇష్టపడొచ్చు. కానీ భర్తకి ఆ కలర్ అంటే అస్సలు ఇష్టం ఉండదు. కానీ.. నచ్చలేదు అని నోటితో చెప్పకపో యినా కంటి చూపుతో అర్థం చేసుకుంటుంది ఆ భార్య.

అదే అర్థం చేసుకోవడం అంటే. అక్కడ ఆమె తగ్గింది. అతని అభిప్రాయానికి విలువనిచ్చింది. ఏ.. ఆవిడే తగ్గాలా? అతను తగ్గి నచ్చింది తీసుకోచ్చు కదా అని అనుకోవచ్చు కదా అని అనిపించొచ్చు. అలా తగ్గించుకున్నదే ఆమె ఒంటిపై ఉన్న ఆ డ్రెస్. అంటే ఇద్దరూ తగ్గుతున్నారు.. ఒకరి ఇష్టా ఇష్టాలను తెలుసు కున్నారు. వాటికి గౌరవం ఇస్తున్నారు. అందుకే వాళ్ల కాపురం అన్యోన్యంగా సాగుతుంది.

ఇప్పుడిదంతా ఎందుకు చెప్పడానికి బలమైన కారణమే ఉంది. ప్రెజెంట్ జనరేషన్‌లో కొత్త జంటల కాపురాలు కూలిపోవడానికి మెయిన్ రీజన్ ఏంటంటే.. 'దీనవ్వా తగ్గేదేల్యే' అని అనుకోవడమే. అలా అనుకోబట్టే కాపురాలు కూలిపోతున్నాయి. తగ్గడం అంటే మన ఇష్టాలను చంపుకోవడమే. మన ఇష్టాలను త్యాగం చేయడమే. కానీ ఆ త్యాగంలో కూడా ప్రేమను వెతుక్కోవచ్చు అని చెప్తుంది సందీప్ మాస్టర్ భార్య జ్యోతిరాజ్ . ఇది చాలామందికి రుచించకపోవచ్చు కానీ.. కాపురాన్ని నిలబెట్టుకోవాలని అనుకున్న వాళ్లకి మాత్రం.. ఆమె మాటలు మెడిసిన్‌లా పనిచేయచ్చు.

దాంపత్య జీవితం గురించి.. తన భర్త దగ్గర తాను తగ్గడం వల్ల నిలబెట్టుకున్న కాపురం గురించి.. జ్యోతి రాజ్ ఏం చెప్పారంటే.. మైడియర్ ఫ్యూచర్ జనరేషన్ యంగ్ కపుల్స్.. వివాహం, విడిపోవడం, విడాకులు గురించి.. నా సొంత అనుభవాల ద్వారా నేను ఒక సానుకూల సందేశాన్ని పెంచుకోవాలనుకుంటున్నాను. విడిపోవడమే ఎల్లప్పుడూ ఏకైక పరిష్కారం కాదు. కొన్నిసార్లు, ప్రశాంతంగా ఉండి, మీ భర్త మీ నుండి ఏమి ఆశిస్తున్నారో అర్థం చేసుకుని గౌరవించడం వలన మార్పు వస్తుంది. సంబంధం నిలబడాలంటే.. సహనం, అతనితోమనసు విప్పి మాట్లాడుకోవడం చాలా అవసర ం. మనం అనుభవించిన వాటి ద్వారా ఎదగడానికి ప్రయత్నిద్దాం. మా జంటని చూడగానే చాలామంది అనుకుంటారు. ఎంత మంచి జంట అని. వీళ్లు ఎప్పుడూ పక్క పక్కనే ఉంటారు. చక్కగా కలిసి డాన్స్ చేస్తారని అనుకుంటారు. కానీ.. నేను ఆయన పక్కన డాన్స్ చేయడానికి ఎంత కష్టపడాలి. ఎంత కష్టపడతానో నాకు మాత్రమే తెలుసు. అలా చూసి ఇలా డిసైడ్ చేసేస్తారు. నీకు మంచి మొగుడు దొరికాడు. పక్కనే ఉంటాడని అంటారు. కానీ మొగుడు మంచోడు అయ్యేది ఎప్పుడంటే మనం తగ్గినప్పుడే. ఆ మంచి వెనుక చాలా త్యాగాలు ఉంటాయి. మన కోసం వాళ్లు తగ్గుతుంటారు.. వాళ్ల కోసం మనం తగ్గాలి.

ఈ తగ్గడం అనేది.. ప్రేమ, ఒకర్నొకరు అర్థం చేసుకోవడంలోనే ఉంటుంది. పెళ్లికి ముందు ఏదైనా కానీయండి. కానీ పెళ్లి ఫిక్స్ అయ్యింది అంటే దిల్ ప్రాపర్టీ బిలాంగ్స్ టు.. అతనిదే. అది అంతే. అతనికి ఇచ్చేయాలంతే. వాళ్లే మన ప్రపంచం. ఆయన ఒక్కసారి నో అంటే అది నో అంతే. నీ డ్రెస్ బాలేదు అని నోటితో చెప్పకపోయినా కూడా.. కంటి చూపుకి ఒక భాష ఉంటుంది. అలా చూస్తే.. హెూ మా ఆయనకి ఇది నచ్చలేదు అని. వెంటనే ఛేంజ్ చేసేయాలంతే. ఇష్టం చూపించడం అంటే అంతే. అలాగే ఉంటుంది. ఆయనకి నచ్చలేదు అంటే నచ్చలేదు అంతే. బయటకు వచ్చినప్పుడు మ్యొగుడి దగ్గర నుంచి ఫోన్ వచ్చిందంటే భయపడాల్సిందే. ఆ రెస్పెక్ట్ ఉండాలి. మా ఆయన మంచోడు అనేది నిజమే కానీ.. దాని వెనుక చాలా అండర్‌స్టాండింగ్ ఉండాలి పెళ్లాలకి' అంటూ చెప్పుకొచ్చింది జ్యోతిరాజ్. అయితే ఆమె మాటలకు చాలామంది పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. మరికొంతమంది అయితే.. 'ఏ భర్త ఏం చెప్తే దానికి తలాడించాలా? భయపడాలా? వై.. ఎందుకు? అసలు మీరేం చెప్తున్నారు నెక్ట్స్ జనరేషన్‌కి? పేరెంట్స్‌తో ఉన్నన్నాళ్లూ నీ భర్త వచ్చాక నీ ఇష్టం అంటారు. తరువాత కూడా భర్త పర్మిషన్ తీసుకోవాలా? ఆ తరువాత పిల్లల పర్మిషన్ అంటారా? ఆడదాని బతుకు ఇంతేనా? ఇలాంటి సోకాల్డ్ భయాలను వీడండి' అంటూ ఓ వీరనారి జాతిని ఉద్దేశించి కామెంట్స్ సెక్షన్‌లో కామెంట్ పట్టగా.. అయితే నీ చావు నువ్వు చావు అని అంటూ ఆమెకి రిప్లైలు వస్తున్నాయి. మొగుడు మాట వినాలి..

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,